# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 25 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 52/ పేజీలు : 8 / వెల : రూ.5/-





వ్యర్థాలు, మురుగునీటితో జలాలు కలుషితం..

## సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యం

- పీ-4 విధానం.. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- అ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహా
- ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చు...
- ఈ విధానం అమలు ప్రక్రియలో అండగా నిలిచేవారిని మార్గదర్శిగా,
- లబ్ధిపొందే కుటుంబాలను బంగారు కుటుంబాలుగా వ్యవహరిస్తాం
- పీ-4 విధానంపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష
- ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు
- తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు
- మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది
- 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనేదే సంకల్పంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది
- ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలకూ ఎలాంటి సంబంధం లేదు..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యంగా పీ-4 విధానాన్ని రూపొందించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చన్నారు. ఈ విధానం అమలు ప్రక్రియలో అండగా నిలిచేవారిని మార్గదర్శిగా, లబ్ధిపొందే కుటుంబాలను బంగారు కుటుంబాలుగా వ్యవహరిస్తామన్నారు. పీ-4 విధానంపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీ4 అమల్లో భాగంగా.. తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని సీఎం తెలిపారు. 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనేదే సంకల్పంగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఉగాది పండుగ రోజు అమరావతిలో పీ-4 విధానాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ఈ కార్యక్రమం నిరంతరం కొ



నసాగుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలకూ ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తెలిపారు.

## విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు..

# టాస్క్‌ఫోర్స్..!

### 'సుప్రీం' ఆదేశాలు

ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు, ఆత్మహత్యలను నివారించేందుకు 'నేషనల్ టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు అధికారులను ఆదేశించింది.



- విద్యాసంస్థల్లో విద్యార్థులు తరచూ ఆత్మహత్యలకు పాల్పడుతుండడంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం
- ఇటీవల ఐఐటీ-ఢిల్లీలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై విచారణ చేపట్టాలి
- "విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం చర్యలు తీసుకునే బాధ్యత ప్రతి విద్యాసంస్థపై ఉంది
- క్యాంపస్ పరిధిలో ఆత్మహత్య వంటి ఏదైనా దురదృష్టకర సంఘటన జరిగినప్పుడు యాజమాన్యం
- వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి..ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి..అది వారి ప్రాథమిక విధి
- పోలీసులు కూడా సరైన సమయంలో స్పందించి వేగంగా చర్యలు తీసుకోవాలి
- సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ నాయకత్వం వహిస్తారని పేర్కొంది
- అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని విద్యశాఖ ఉన్నతాధికారులను ఇందులో భాగం చేయాలి


2లో

**ఢిల్లీ:** విద్యాసంస్థల్లో విద్యార్థులు తరచూ ఆత్మహత్యలకు పాల్పడుతుండడంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ఐఐటీ-ఢిల్లీలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై విచారణ చేపట్టాలని జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు, ఆత్మహత్యలను నివారించేందుకు 'నేషనల్ టాస్క్‌ఫోర్స్'ను ఏర్పాటు చేయాలని న్యాయస్థానం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. "విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం చర్యలు తీసుకునే బాధ్యత ప్రతి విద్యాసంస్థపై ఉంది. కాబట్టి క్యాంపస్ పరిధిలో ఆత్మహత్య వంటి ఏదైనా దురదృష్టకర సంఘటన జరిగినప్పుడు యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి.. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. అది వారి ప్రాథమిక విధి. దీనికి పోలీసులు కూడా సరైన సమయంలో స్పందించి వేగంగా చర్యలు తీసుకోవాలి" అని ధర్మాసనం పేర్కొంది. విద్యార్థులు మానసిక కుంగుబాటు, ఒత్తిడికి లోనవ్వకుండా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం, సామాజిక సంస్థలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మొదలైన చర్యలు చేపట్టాలని సూచించింది. ఇటీవల కాలంలో విద్యార్థుల్లో తీవ్రమవుతున్న ఒత్తిడి, మానసిక సమస్యలను వారు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు పేర్కొంది. వాటికి దారితీసే అంతర్గత కారణాలను నివారించడానికి సరైన మార్గదర్శకాలను రూపొందించాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేసింది. విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి, ఉన్నత విద్యా సంస్థల్లో ఆత్మహత్యలను నివారించడానికి జాతీయ

## తితిదే ఆస్తుల పరిరక్షణకు

# కమిటీ ఏర్పాటు

- తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) శాశ్వత ఉద్యోగులకు మూడు నెలలకు ఒకసారి సుపథం దర్శనం కల్పిస్తాం
- సుపథం టికెట్ ఇచ్చి శ్రీవారి దర్శనం కల్పిస్తాం
- తిరుమలలో లైసెన్స్ లేని దుకాణాలను ఖాళీ చేయిస్తాం
- ఇతర దేశాల్లో ఆలయాల నిర్మాణాల కోసం ప్రత్యేక ట్రస్ట్
- రూ.5,258.68 కోట్లతో తితిదే 2025-26 బడ్జెట్‌కు ఆమోదం
- రూ.772 కోట్లతో గదుల ఆధునికీకరణకు నిర్ణయం
- తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) శాశ్వత ఉద్యోగులకు మూడు నెలలకు ఒకసారి సుపథం దర్శనం కల్పిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. సుపథం టికెట్ ఇచ్చి శ్రీవారి దర్శనం కల్పిస్తామని చెప్పారు. తిరుమలలో లైసెన్స్ లేని దుకాణాలను ఖాళీ చేయిస్తామని తెలిపారు. తితిదే ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఈవో శ్యామలరావుతో కలిసి బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు. బోర్డు తీర్మానాలను వివరించారు. ఇతర దేశాల్లో ..2వ పేజీలో



టారిఫ్‌ల ఆందోళన వేళ.. భారత్‌కు అమెరికా వాణిజ్య ప్రతినిధి

## భారత్ అధిక సుంకాలు విధిస్తోంది

- ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు తప్పవు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- భారతదేశంతో పెట్టుబడి, వాణిజ్య సంబంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిబద్ధతతో ఉన్నాం
- త్వరలో భారత అధికారులతో చర్చలు జరపడానికి ఎదురు చూస్తున్నాం
- బ్రెండన్ లించ్ పేర్కొన్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడి

2లో

అమెరికా సహాయ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ మార్చి 25 నుంచి 29వ తేదీ వరకు భారత్‌లో పర్యటించనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి.

**ఢిల్లీ:** అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ మార్చి 25 నుంచి 29వ తేదీ వరకు భారత్‌లో పర్యటించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారత్ అధిక సుంకాలు విధిస్తోందని, ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు తప్పవంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్

## పాఠశాలల్లో 'వాటర్ బెల్' విధానం...

# అమలు చేయాలి

### ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు..



- నిత్యం నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలి
- ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలి
- తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి..ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిత్యం నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు.

## ప్రతి కప్పును ఆస్వాదిస్తుంటే.. వారి స్ఫూర్తిదాయక...

# ప్రయాణం గుర్తుకురావాలి

- అనుమతి ఇచ్చిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు
- ఈ మైలురాయిని నిజం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం కృతజ్ఞతలు..
- పార్లమెంట్ ప్రాంగణంలో కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేసిన సందర్భంగా 'ఎక్స్' వేదికగా చంద్రబాబు స్పందించారు
- ఇది మనందరికీ, ముఖ్యంగా మన గిరిజన రైతులకు గర్వకారణం
- వారి అంకిత భావం, కృషి.. అరకు కాఫీని జాతీయ స్థాయికి తీసుకెళ్లింది : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2



అరకు కాఫీ గురించి మన్ కీ బాత్‌లో ప్రస్తావించినందుకు ప్రధాని మోదీకి, పార్లమెంట్‌లో కాఫీ స్టాల్ ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సూర్య

మంగళవారం 25 మార్చి, 2025

### ప్రతి కప్పును ఆస్వాదిస్తుంటే..

# వారి స్ఫూర్తిదాయక ప్రయాణం గుర్తుకురావాలి

**అనుమతి ఇచ్చిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు**

**ఈ మైలురాయిని నిజం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం కృతజ్ఞతలు..**

**పార్లమెంట్ ప్రాంగణంలో కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేసిన సందర్భంగా 'ఎక్స్' వేదికగా చంద్రబాబు స్పందించారు**

**ఇది మనందరికీ, ముఖ్యంగా మన గిరిజన రైతులకు గర్వకారణం**

**వారి అంకిత భావం, కృషి.. అరకు కాఫీని జాతీయ స్థాయికి తీసుకెళ్లింది : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

**అమరావతి:** అరకు కాఫీ గురించి మన్ కీ బాత్‌లో ప్రస్తావించినందుకు ప్రధాని మోదీకి, పార్లమెంట్‌లో కాఫీ స్టాల్ ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మైలురాయిని నిజం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ప్రాంగణంలో కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేసిన సందర్భంగా 'ఎక్స్' వేదికగా చంద్రబాబు స్పందించారు. "ఇది మనందరికీ,



ముఖ్యంగా మన గిరిజన రైతులకు గర్వకారణం. వారి అంకిత భావం, కృషి.. అరకు కాఫీని జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. ప్రతి కప్పును ఆస్వాదిస్తుంటే.. వారి స్ఫూర్తిదాయక ప్రయాణం గుర్తుకురావాలి" అని అన్నారు. పార్లమెంట్‌లో మన అరకు కాఫీ స్టాను ప్రారంభించేందుకు ప్రోత్సహించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ సందర్భంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కృతజ్ఞతలు చెప్పారు.

## ఈ తేదీల్లో జన్మించిన వారి భవిష్యత్తు బంగారం..!

**ప్రేమలో గెలుస్తారు.. కెరీర్‌లోనూ దూసుకెళ్తారు..!**

**సంఖ్యా శాస్త్రం ప్రకారం.. మన జన్మతేదీ మన వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తుంది. జన్మించిన రోజు ఆధారంగా మూలాంకాన్ని నిర్ణయించవచ్చు. కొన్ని మూలాంకాల్లో జన్మించినవారు కష్టపడే స్వభావం కలిగి ఉంటారు. ప్రేమ విషయంలో వీరికి అదృష్టం కలిసివస్తుంది. ఈ సంఖ్యలతో జన్మించినవారి లక్షణాలు, ప్రత్యేకతలు, వారి ప్రేమ జీవితం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**

సంఖ్యా శాస్త్రం ప్రకారం.. మన జన్మతేదీ మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. జన్మించిన తేదీ ద్వారా మూలాంకాన్ని తెలుసుకోవచ్చు. ఇది 1 నుండి 9 మధ్య





ఏదైనా సంఖ్యగా ఉంటుంది. ప్రతి మూలాంకానికి ఒక ప్రత్యేక గ్రహాధిపతి ఉంటాడు. అది వారి జీవన విధానాన్ని ప్రభావితం చేస్తుంది. కొన్ని మూలాంకాల్లో జన్మించినవారు ప్రత్యేక లక్షణాలతో ఉండటమే కాకుండా.. ప్రేమ విషయంలోనూ అదృష్టవంతులుగా నిలుస్తారు. అందులో ముఖ్యంగా మూడు మూలాంకాలు చాలా ప్రత్యేకమైనవి. ఈ సంఖ్యలలో జన్మించిన వ్యక్తులు కష్టానికి, పట్టుదలకు మారుపేరుగా నిలుస్తారు. తమ శ్రమ ఫలితంగా ఏదైనా సాధించగలుగుతారు. ఇంకా వీరు ఎంతో ప్రేమతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండటమే కాకుండా.. తమ జీవిత భాగస్వామితో మంచి అనుబంధాన్ని పంచుకుంటారు. వీరి ప్రేమ జీవితం ఆనందంగా కొనసాగుతుంది. జన్మతేదీ 2, 11, 20 లేదా 29 రోజుల్లో పుట్టినవారు మూలాంకం 2కు చెందినవారవుతారు. వీరి గ్రహాధిపతి చంద్రుడు కావడం వల్ల సహజంగా మృదుస్వభావం కలిగి ఉంటారు. వీరి జీవితంలో ఓర్పు, సహనశీలత చాలా ప్రధానమైన అంశాలు. ఏ పనినైనా ధైర్యంగా పట్టుదలతో చేస్తారు. శ్రమకి అధిక ప్రాధాన్యత ఇచ్చే వీరు జీవితంలో ఎదగాలంటే ఎంత కష్టమైనా భరించడానికి సిద్ధంగా ఉంటారు. ప్రేమ విషయానికి వస్తే.. వీరు ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తారు. జీవిత భాగస్వామిని ఎంతో ప్రేమగా చూసుకుంటారు. ఎటువంటి బంధాన్నైనా నిబద్ధతతో కొనసాగిస్తారు. మూలాంకం 6లో జన్మించిన వారు అంటే.. 6, 15 లేదా 24 తేదీల్లో పుట్టినవారు. వీరి జీవితాన్ని ప్రభావితం చేసే గ్రహం శుక్రుడు. ఈ గ్రహం ప్రేమ, అందం, ఆకర్షణకు ప్రతీకగా పరిగణించబడుతుంది. వీరు సహజంగా అందరిని ఆకర్షించే వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటారు. ఆత్మవిశ్వాసం కలిగిన వీరు ప్రతి పనిని నైపుణ్యంతో, చిత్తశుద్ధితో పూర్తి చేయాలని భావిస్తారు. తమ కుటుంబ సభ్యులతో, జీవిత భాగస్వామితో బలమైన అనుబంధాన్ని కలిగి ఉంటారు. ప్రేమ విషయానికి వస్తే.. వీరి ప్రేమ జీవితం చాలా సాఫీగా సాగుతుంది. తాము ప్రేమించిన వ్యక్తిని గౌరవించి పూర్తిగా అర్థం చేసుకుని మన్నించే గుణం వీరిలో ఉంటుంది. మూలాంకం 7కు చెందినవారు 7, 16 లేదా 25 తేదీల్లో జన్మిస్తారు. వీరి జీవితాన్ని ప్రభావితం చేసే గ్రహం కేతువు. కేతువు రహస్యభరితమైన గ్రహంగా పరిగణించబడటం వల్ల వీరు కూడా కొంత వరకు ఆంతర్ముఖంగా ఉండే స్వభావం కలిగి ఉంటారు. ఆధ్యాత్మికత, లోతైన ఆలోచనలు వీరి జీవితంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎలాంటి పనినైనా పూర్తిగా అంకితభావంతో చేస్తారు. అనుకున్నదాన్ని సాధించేందుకు ఎంత కష్టమైనా తట్టుకొని ముందుకు సాగుతారు. ప్రేమ విషయంలో వీరు చాలా భావోద్వేగపరులు. వీరికి జీవితంలో నిజమైన ప్రేమ లభిస్తుంది. తాము ప్రేమించిన వ్యక్తికి తమ సంపూర్ణమైన అంకితభావాన్ని ప్రదర్శిస్తారు. ఈ మూడు మూలాంకాల్లో జన్మించినవారు చాలా కష్టపడే వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటారు. తమ లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం శ్రమిస్తారు. ప్రేమ విషయంలోనూ వీరు అద్భుతమైన భాగస్వాములుగా నిలుస్తారు. తమ జీవిత భాగస్వామితో బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకుని ప్రేమ, గౌరవం, నమ్మకంతో ముందుకు సాగుతారు.

### టారిఫ్‌ల ఆందోళన వేళ.. భారత్‌కు అమెరికా వాణిజ్య ప్రతినిధి

## భారత్ అధిక సుంకాలు విధిస్తోంది

**(మొదటిపేజి తరువాయి)** ట్రంప్ హెచ్చరిస్తున్న విషయం తెలిసిందే. ఇతర దేశాలతో ట్రంప్ వాణిజ్య యుద్ధాలను కొనసాగిస్తున్న వేళ ఆ దేశానికి చెందిన వాణిజ్య ప్రతినిధి భారత్‌లో



పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణ, మధ్య ఆసియాకు అమెరికా సహాయ వాణిజ్య ప్రతినిధిగా ఉన్న బ్రెండన్ లించ్, యూఎస్ అధికారుల బృందంతో కలిసి వచ్చే నెలలో భారత్ రానున్నారని..ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, సుంకాల అమలు మొదలైన విషయాల గురించి వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ సహా ఇతర భారత అధికారులతో చర్చలు జరపనున్నారని అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. లెవీలు, మార్కెట్ యాక్సెస్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించే పలు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల గురించి కూడా మాట్లాడుకోనున్నట్లు వెల్లడించాయి. భారతదేశంతో పెట్టుబడి, వాణిజ్య సంబంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిబద్ధతతో ఉన్నామని..త్వరలో భారత అధికారులతో చర్చలు జరపడానికి ఎదురు చూస్తున్నామని బ్రెండన్ లించ్ పేర్కొన్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ సుంకాల విధింపునకు మరికొద్ది రోజులే గడువున్న నేపథ్యంలో సుంకాలు సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్నామని భారత్ పేర్కొంది. ఇరువురికీ ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం కోసం ఓ ఫ్రేమ్‌వర్క్ రూపకల్పనకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపింది. "పరస్పరం ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం అమెరికా యంత్రాంగంతో వివిధ స్థాయిల్లో సంప్రదింపులు జరుపుతున్నాం. వీటిని ముందుకు తీసుకెళ్లే ప్రక్రియలో ఇరు దేశాలు నిమగ్నమై ఉన్నాయి. వాణిజ్యాన్ని విస్తరించడం, మార్కెట్ యాక్సెస్, సుంకాల తగ్గింపు, సప్లై-చైన్ సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇవి కొనసాగుతున్నాయి" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు.

### విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు

## టాస్క్‌ఫోర్స్.. 'సుప్రీం' ఆదేశాలు

**(మొదటిపేజి తరువాయి)** టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ విభాగానికి సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ నాయకత్వం వహిస్తారని పేర్కొంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని విద్యశాఖ ఉన్నతాధికారులను ఇందులో భాగం చేయాలని అధికారులను ఆదేశించింది.

## తితిదే ఆస్తుల పరిరక్షణకు కమిటీ ఏర్పాటు

**(మొదటిపేజి తరువాయి)** ఆలయాల నిర్మాణాల కోసం ప్రత్యేక ట్రస్ట్... తితిదే ఆస్తులు పరిరక్షించేందుకు కమిటీ ఏర్పాటు... తితిదేకు చెందిన భూముల న్యాయపరమైన వివాదాలపై పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు.. తితిదేలో విధులు నిర్వహిస్తున్న హిందూయేతర ఉద్యోగుల తొలగింపుపై తీర్మానం... వచ్చే ఏడాది కాలంలో వివిధ రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక చర్యలు.. గ్రామాల్లో అర్థాంతరంగా ఆగిన ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సాయం.. శ్రీనివాస సేవా సమితి పేరుతో స్వామి వారికి కైంకర్యాల సామగ్రి సరఫరాలో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశం... తితిదే మూలాలున్న వివిధ ప్రాంతాల్లోని ఆలయాల పునరుద్ధరణకు తీర్మానం.. తిరుమలలో అనధికార హాకర్ల తొలగింపునకు విజిలెన్స్, రెవెన్యూ అధికారులతో కమిటీ... వృద్ధులు, దివ్యాంగులకు ఆఫ్‌లైన్‌లో దర్శన టికెట్లు కేటాయింపు. ప్రయోగాత్మకంగా పూర్వ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయం..

### బర్డ్ ఫ్లూ భయాల వేళ నెమలి మాంసంతో...

# వ్యాపారం.. అడ్డంగా బుక్కయ్యాడు..

**రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ భయాలు ఉన్నవేళ మాంసాహారులు... ముఖ్యంగా చికెన్ ప్రియులు భయపడుతున్నారు. ఫ్లూ భయంతో చికెన్ తినేందుకు చాలామంది వెనకాడుతూ ఉండటంతో.. నెమలి మాంసం అయితే కాస్త ఎక్కువ రేటు పెట్టి అయినా తీసుకుంటారని ఓ వ్యక్తి భావించాడు. జాతీయ పక్షి నెమలి మాంసాన్ని అమ్మేందుకు ప్రయత్నించాడు. విషయం బయటకు పొక్కి పోలీసులు, అటవీ సిబ్బంది వద్దకు చేరి కటకటాల పాలయ్యాడు.**

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెంకు చెందిన నిమ్మల రమేష్.. వృత్తిలో భాగంగా జంతువులు పక్షులను వేటాడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇతర ప్రాంతాల నుంచి గత కొంతకాలంగా జాతీయ పక్షి నెమలి మాంసంతో పాటు వివిధ రకాల వన్యప్రాణుల మాంసం విక్రయిస్తున్నాడు. ఈ సమాచారం పోలీసులకు దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు, అటవీ శాఖ సిబ్బందితో కలిసి విక్రయ స్థావరంపై దాడి చేశారు. అక్కడ చనిపోయిన రెండు నెమలులు, సుమారు కేజీ మాంసంతో ప్యాక్ చేసిన పది ప్యాకెట్‌లను పోలీసులు



స్వాధీనం చేసుకున్నారు. ప్యాకెట్లలో ఉన్న మాంసం ఏ జంతువుకు చెందినదో తెలుసుకునేందుకు హైదరాబాద్ ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు. శెట్టి పాలెంలో విక్రయిస్తున్న మాంసం ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఇందులో ఎంతమంది పాత్ర ఉంది అనే అంశంపై పోలీసులు, అటవీ సిబ్బంది అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.వెంకటేశ్వర్లు తెలిపారు. వన్యప్రాణులను, జాతీయ పక్షులు, జంతువులను చంపడం నేరం. వాటిని అక్రమ రవాణా చేసినా..వండుకుని తిన్నా తీవ్రమైన సెక్షన్లతో కూడిన కేసులను ఎదుర్కొవాల్సి ఉంటుంది.

### వ్యర్థాలు, మురుగునీటితో

# జలాలు కలుషితం..

- సిక్కోలు నుంచి 'అనంత' వరకు ఇదే దుస్థితి
- కాలుష్య కోరల్లో గోదావరి, కృష్ణా, తుంగభద్ర
- గ్రామాలు, కాలనీల నుంచి మురుగు నదుల్లోకి
- శుద్ధి చేయకుండా డ్రైనేజీ అవుట్ లెట్ల నుంచి విడుదల
- పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాలూ కలుషితం
- ఇటీవల విజయనగరంలో డయేరియా కేసులు
- ఇతర ప్రాంతాల్లోనూ పొంచిఉన్న రోగాల ముప్పు

**జవసత్వాలను జలాలు మనకందిస్తే, ముందుచూపు లేని విధానాలతో మనం వాటిని హాలాహలంగా మార్చేశాం. మానవ స్వార్థం డ్రైనేజీగా మారి నదుల్లోకి పొంగి పొర్లుతోంది. కొండల్లో హొరెత్తే ప్రవాహాలకు జనావాసాల్లో సంకెళ్లు పడుతున్నాయి. అడ్డుపడే చెత్తాచెదారంలో చిక్కుకుపోతున్నాయి. దీంతో కలుషిత నీరే దిక్కైన జనాలను అంటువ్యాధులు కాటేస్తున్నాయి.**

నదీ తీరాలు.. మానవ నాగరికతకు పునాదులు. ఆదిమ మానవుడు వ్యవసాయం నేర్చుకుని ఆధునికత దిశగా అడుగులు వేయడానికి బాటలు వేసిన జలజీవధారలు. మన పూర్వీకుల నుంచి నదీమ తల్లులను దేవతామూర్తులుగా భావించి పూజించడం భారతీయ సంస్కృతి. అంతటి విశిష్ఠత ఉన్న నదులను.. నేడు చెత్తబుట్టల్లా మార్చేస్తున్నారు. తాగు, సాగునీటితో పాటు విద్యుత్ కాంతులు అందిస్తున్న నదులను కాలుష్య కోరల్లోకి నెట్టేస్తున్నారు. టన్నుల కొద్దీ వ్యర్థాలను కుమ్మరిస్తున్నారు. ఇళ్లు, గ్రామాలు, కాలనీల



నుంచి మురుగునీటిని నేరుగా నదుల్లో కలిపేస్తున్నారు. పలు పట్టణాలు, నగరాల్లో ప్లాంట్లలో శుద్ధి చేయకుండా డ్రైనేజీ అవుట్ లెట్లు నదుల్లోకి కలిపేశారు. మన రాష్ట్రంలో వంశధార నుంచి గోదావరి, కృష్ణా, తుంగభద్ర.. ఇటు చివరన చిత్రావతి వరకు నదులన్నింటినీ కలుషితం చేసేస్తున్నారు. డ్రైనేజీలలో ప్రవహించే నీటిని మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో శుద్ధి చేశాక సాగు, ఇతర అవసరాలకు వినియోగించాలి. కానీ చాలా చోట్ల ప్లాంట్లు ఏర్పాటు చేయలేదు. ఉన్నవి కూడా నామమాత్రంగా పనిచేస్తున్నాయి. మురుగునీటిని నేరుగా నదుల్లోకి వదిలేస్తున్నారు. ఫలితంగా తాగే నీరు, కాలువల ద్వారా పంటలకు అందించే సాగు నీరు విషతుల్యంగా మారుతున్నాయి. కొన్నిచోట్ల తాగడానికి కాదు కదా కనీసం స్నానం చేయడానికి కూడా పనికి రాని పరిస్థితి. చాలా చోట్ల నదీ పరివాహక గ్రామాల్లోని భూగర్భ జలాలూ కలుషితమవుతున్నాయి. కొన్నిచోట్ల బోర్లు, బావుల్లో నీరు ఉప్పగా మారుతోంది. నాడు మానవ నాగరికతకు దోహదపడ్డ నదులు నేడు తన సహజ స్వరూపాన్ని కోల్పోయి వ్యర్థాలు, మురుగుతో నిండిపోయాయి. ప్రజల బాధ్యతారాహిత్యం, అధికారుల నిర్లక్ష్యం, నాయకుల అలసత్వమే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ పరిస్థితి మారకపోతే 'భవిష్యత్' మరింత దారుణంగా ఉండే ప్రమాదముంది.

**కాలుష్య కృష్ణా!...** పదమూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవనాధారం... ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల దాహార్తిని తీరుస్తున్న కృష్ణా నది కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో స్వచ్ఛ కృష్ణా కార్యక్రమానికి పిలుపునివ్వటంతో.. చాలావరకు నదీ కాలుష్యాన్ని అరికట్టారు. అయితే మేజర్ గ్రామ పంచాయతీల అలసత్వం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్వాకం కారణంగా పలుచోట్ల మురుగునీరు కృష్ణా నదిలో కలుస్తోంది. ఇబ్రహీంపట్నం ఫెర్రీ దగ్గర భారీ అవుట్ ఫాల్ డ్రెయిన్ నేరుగా నదిలో కలుస్తోంది. ఈ డ్రెయిన్ క్యాచ్‌మెంట్ పరిధిలో ఉన్న పశ్చిమ ఇబ్రహీంపట్నం, ఫెర్రీ డౌన్ ఏరియా, ఆర్టీసీ కాలనీల నుంచి వచ్చే మురుగు నీరంతా కూడా కృష్ణా నదిలో కలుస్తోంది. తుమ్మలపాలెం దగ్గర మరో మైనర్ డ్రెయిన్ నుంచి మురుగునీరు నేరుగా కృష్ణా నదిలోకి కలుస్తోంది. ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాలలో విజయవాడ నగర పరిధిలో రెండు చోట్ల అవుట్ ఫాల్ డ్రైనేజీల నుంచి నేరుగా కృష్ణానదిలోకి కలుస్తోంది. రాణిగారితోటలో మురుగునీటితో పాటు చెత్త కూడా కొట్టుకువస్తూ కృష్ణానదిలో కలుస్తుంది. విజయవాడ తూర్పు నియోజకవర్గం పరిధిలో పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు, బెంజ్ సర్కిల్ ఏరియా, ఎన్టీఆర్ సర్కిల్ ఏరియాల నుంచి వచ్చే మురుగునీరు కృష్ణవేణి రోడ్డు మీదుగా పటమట దర్శిపేట, అంబేడ్కర్ నగర్‌ల మీదుగా కృష్ణా నదిలో కలుస్తోంది. విజయవాడ నగరంలో కాల్వ గట్లపై ఉన్న ఇళ్లలో మరుగుదొడ్లలోని వ్యర్థాలు నేరుగా కాల్వలలోకి వదులుతున్నారు. నగరంలోని బందరు కాల్వ, ఏలూరు కాల్వలపై ఇలాంటి పరిస్థితి ఉంది. ఇదే నీటిని దిగువ ప్రాంతాల వారికి తాగునీటి కోసం చెరువులను నింపుతారు.

**మురుగునీరే తాగునీరు...** ఏలూరు నగరానికి ప్రధాన తాగునీటి వనరు గోదావరి, కృష్ణా కాల్వలు. ఈ కాల్వల్లో నీటిని తాగునీటిగా మార్చి సరఫరా చేస్తున్నారు. ఈ కాల్వలను ఎప్పుడూ శుభ్రం చేయరు. పిచ్చి మొక్కలు, నాచు, తూడుతో నీళ్లన్నీ దుర్వాసన వెదజల్లుతుంటాయి. ఈ కాల్వల్లోనే ప్రజలు చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, హోటళ్ల యజమానులు కుళ్లిన వ్యర్థాలన్నీ విసిరేస్తుంటారు. పందులు, కుక్కలు, ఇతర జంతువుల కళేబరాలు కొట్టుకొస్తుంటాయి. ఈ నీటిని శుద్ధి చేయడానికి మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏలూరులో నిర్మించలేదు. ముఖ్యంగా కృష్ణా కాల్వ నుంచి ఏలూరు పంపుల చెరువు నింపుతారు. మున్సిపల్ అధికారులు క్లోరిన్, ఫిల్టర్ బెడ్స్ ద్వారా శుద్ధి చేసి మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తుంటారు. ఇది సురక్షితం కాదు. దీంతో ఏలూరు నగర ప్రజలు తరచూ అనారోగ్యాల పాలవుతున్నారు. నాలుగేళ్ల క్రితం వింత వ్యాధితో ఎంతో మంది అస్వస్థతకు గురయ్యారు. దీనికి కారణం శుద్ధి చేయని నీరేనని కొన్ని జాతీయ ప్రయోగశాలలు నివేదికలు ఇచ్చాయి. అయినా నగర పాలక సంస్థ అధికారులు... కాల్వల్లో వ్యర్థాలు వేయవద్దని చాటింపులు వేయడం, బోర్డులు పెట్టడం మినహా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. దెందులూరు వద్ద 117 ఎకరాల్లో తాగునీటిని అందించేందుకు చెరువును తవ్వారు. ఈ రెండు ట్యాంకుల ద్వారా నగరంలోని మూడు లక్షల మంది జనాభాకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. దశాబ్దాల తరబడి ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు.

**నదిలోకి డ్రైనేజీ అవుట్ లెట్లు...** అనకాపల్లి, కాకినాడ జిల్లాల సరిహద్దున తాండవ నది పరిస్థితి ఇది. ఇటు పాయకరావుపేట పంచాయతీ, అటు తుని మునిసిపాలిటీ డ్రైనేజీల అవుట్ లెట్లు ఏర్పాటు చేయడంతో కలుషితమవుతోంది. ఆ నీరు ఇంకి భూగర్భ జలాలు కూడా కలుషితం కావడంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. పాయకరావుపేట, తుని నియోజకవర్గాల్లో సుమారు 18 వేల ఎకరాలకు సాగు నీరందించాలన్న లక్ష్యంతో 2009లో పాయకరావుపేట వద్ద తాండవ నదిపై ఆనకట్టలు నిర్మించారు. పాయకరావుపేట పంచాయతీ, తుని మునిసిపాలిటీల మురుగు కాలువల అవుట్ లెట్లు ఎక్కడికక్కడ నదిలోకి పెట్టడంతో ఆనకట్టల మధ్య స్టోరేజీ ఏరియాలో ఉన్న నీరు మురికిగా మారుతోంది. దీనికితోడు ఈ రెండు పట్టణాల ప్రజలు చెత్తను నదిలో పారేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో బోర్లు, బావుల్లో నీరు ఉప్పగా మారుతోంది.

**గోదారంతా అపవిత్రం!...** తూర్పుగోదావరి జిల్లాలో చారిత్రక రాజమహేంద్రవరంలో పవిత్ర గోదావరి తీరం అపవిత్రమవుతోంది. నగరంలో చెత్తంతా తీసుకొచ్చి గోదావరిలో పడేస్తున్నారు. అలాగే నగరంలోని మురుగునీరు గోదావరి నదిలో కలుస్తోంది. అదే గోదావరి నీటిని ప్రజలు తాగుతున్నారు. లక్షల మంది జీవించే రాజమహేంద్రవరంలో వాడకపు నీటిని పంపించడానికి ఏళ్ల తరబడి చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా ఫలించలేదు. అధికశాతం మురుగునీరు నల్లా చానల్ గుండా నేరుగా గోదావరిలో కలిసేది. అయితే ప్రస్తుతం గేట్లు మూసేసి ఈ చానల్‌లో నీటిని ఆవలో ఉన్న ఎస్‌టీపీకి పంపిస్తున్నారు. అక్కడ నామమాత్రంగా శుద్ధి అవుతోంది. మురుగునీరు ఆవ చానల్ గుండా ధవళేశ్వరం సాయిబాబా గుడి సమీపంలో గోదావరిలో కలుస్తోంది. దీనివల్ల కాలువలకు వెళ్లే నీరు కలుషితం అవుతోంది. రాజమహేంద్రవరంలో నల్లా చానల్‌తో పాటు పుష్కరఘాట్ సమీపంలోనూ, మార్కండేయ స్వామి గుడి సమీపంలోనూ అవుట్ లెట్లు గోదావరిలోకే ఉన్నాయి. కోటిలింగాల ఘాట్ వద్ద కూడా ఒకటి ఉంది. దీంతో మొత్తం గోదావరి ఘాట్లన్నీ మురుకుగా మారుతున్నాయి. పేపరు మిల్లు వ్యర్థాలు ఎగువ భాగంలోని వెంకటనగర్ లంక భూముల్లో పంపింగ్ చేస్తారు. ఇక్కడ నుంచి చాలా మురుగునీరు వస్తుంటుంది.

# విద్యుత్ టవర్ల నిర్మాణానికి భూమి పూజ


**హిందూపురం మార్చి 24సూర్య న్యూస్:** స్థానిక పురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో 60 అడుగుల విద్యుత్ టవర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని సాధన సభ్యులు బాలయ్య ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు ఇప్పటికే రైల్వేస్టేషన్ రోడ్ లో 70 అడుగుల రోడ్డు వెడల్పు అనుగుణంగా 60 అడుగుల ఎత్తు తో టవర్లు నిర్మాణం పూర్తి చేయనున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం స్థానిక బైపాస్ రోడ్డు నందు 60 అడుగుల ఎత్తు తో విద్యుత్ టవర్లు నిర్మాణానికి మున్సిపల్ కార్యాలయం ముందు బైపాస్ రోడ్డు నందు చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ సంఘం శ్రీనివాసులు ఎలాక్ట్రికల్ డివిజనల్ ఇంజనియర్ భూపతి, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, తదితరులు భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వడ్డేఅంజన్నప్ప కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్, ఇర్షాద్ అహమ్మద్, ఆయూబ్, అంజలి, నాగేంద్రమ్మ, నాగమణి, బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి ఆదర్శ్, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినియర్ నాగన్న, విద్యుత్ శాఖ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, భాస్కర్,అమర్నాథ్ ప్రెస్ వెంకటేష్, డైమండ్ బాబా, దుర్గా నవీన్,మంగెష్, సురేష్, నాయక్,శ్రీనివాస రెడ్డి, హరీష్ ,విజయలక్ష్మి, అరుణ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలాన్ని

# కేటాయించండి - మాల మహానాడు

**హొళగుంద మార్చి 24 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని లింగంపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి అనుమతినివ్వాలని మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఎం.వెంకటరాముడు తదితరులు సోమవారం సబ్ కలెక్టర్ మౌర్యా భరద్వాజ్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డివిజన్ మాల మహానాడు సంఘ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈనేపద్యంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం విగ్రహ ప్రతిష్టాపనకు అంగీకారాన్ని సమర్పిస్తే తాము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు చర్యలు చేపడతామని సూచించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ నాయకులు తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి ఎం ఈరన్న, సీనియర్ అడ్వకేట్ ఎం చంద్రశేఖర్, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జై భీమ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా...

# క్షయ నియంత్రణ అవగాహన ప్రదర్శన

**క్షయ వ్యాధి ప్రాణాంతక వ్యాధి కాదు ..నియంత్రణ మన చేతుల్లోనే వుంది**

**క్షయ వ్యాధి వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి**

**షేక్ రాజా సాహెబ్ సిహెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ శాంతి కిరణ్ పిలుపు**

**విజయవాడ మార్చి 24 సూర్య న్యూస్** క్షయ వ్యాధి ప్రాణాంతక వ్యాధి కాదని నియంత్రణ మన చేతుల్లోనే ఉందని దాన్ని వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పాతబస్తీ కొత్తపేట లోని షేక్ రాజా సాహెబ్ (ప్రసూతి) మినీ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు శాంతి కిరణ్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా షేక్ రాజాసాహెబ్ ఆసుపత్రి వద్ద డాక్టరు శాంతి కిరణ్ పర్యవేక్షణలో క్షయ వ్యాధి నియంత్రణ అవగాహన ప్రదర్శన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ వ్యాధి యొక్క లక్షణాలు వ్యాప్తి చెందే విధానం వ్యాధి యొక్క చికిత్స విధానం పోషకాహారం గురించి వివరించారు అలాగే టీబీ రోగులకు ఔషధాలతో పాటుగా వారి పోషకాహారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతినెలా రోగుల బ్యాంకు ఖాతాల్లో వెయ్యి రూపాయలు జమ చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ సి డాక్టర్లు మరియు టీబీ యూనిట్ సిబ్బందితో పాటుగా ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిరామ్ , డాక్టర్ వాణిశ్రీ , డాక్టర్ గౌస్ భాషా , డాక్టర్ స్రవంతి , పీజీ డాక్టర్లు, కొత్తపేట డౌన్ యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ నాగేంద్రరావు, ఎన్ టి ఈ పి సిబ్బంది ట్రీట్మెంట్ సూపర్వైజర్ ప్రాన్సిస్, ల్యాబ్ సూపర్వైజర్ జోసెఫ్ తంబి, టిబి హెల్త్ విజిటర్స్ లలిత కుమారి, రమీజా, ల్యాబ్ టెక్నీషియన్ బాజీ ప్రసాద్, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతి...

# సభకు తరలిరండి


**తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ**

**మహబూబాబాద్ మార్చి 24 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపక కార్యదర్శి కుంజ రాము 20వ వర్ధంతి పోస్టర్ ను తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు అలెం కృష్ణ ఆవిష్కరించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్ల పల్లి గ్రామంలో మార్చ్ 27 న నిర్వహించే కామ్రేడ్ కుంజ రాము 20 వ వర్ధంతి సభ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు.ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందబ్బా రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఆదివాసి స్వయం పాలన కావాలని,ఐదో షెడ్యూలు ప్రకారం ఆదివాసీ లకు ప్రత్యేక రాష్ట్రం కావాలని వారు కోరారు.ఈ వర్ధంతి సభ కు ఆదివాసి సమాజం,ఆదివాసి విద్యార్థులు, మేధావులు, ఉద్యోగస్తులు, ప్రజా శ్రామికులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము,రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, తుడుం దెబ్బ బయ్యారం మండల అధ్యక్షుడు అలెం కృష్ణ,కుంజ పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి గ్రామంలో విజయవంతమైన వైద్య శిబిరం

**ధర్మవరం మార్చి 24 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని ధర్మపురి గ్రామంలో యువర్ ఫౌండేషన్ మరియు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎంపీయుపి పాఠశాల విద్యార్థి ఉపాధ్యాయ సహకారముతో ఉచిత వైద్య శిబిరం జరిగినదనీ క్యాంపు కన్వీనర్ సత్యనిర్ధారణ పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సాహిద్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ రమ్య, డాక్టర్ నాగరాజు చికిత్స లభించారు. 70 మంది కి వైద్య చికిత్స లు అందించారు. పదిమందికి హిమోగ్లోబిన్ రక్త పరీక్ష లు నిర్వహించారు. 30 మందికి చక్కెర వ్యాధి రక్తం పరీక్ష స్కంద హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగినవి. ఈ కార్యక్రమంలో యువ ఫౌండేషన్, నాగేంద్ర, కేత లోకేష్, మెహర్ బాబా, సుజాత, గవర్నమెంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఆర్ డి టి దివ్యంగుల సంఘం వారు పాల్గొన్నారు. విన్సెంట్ పెర్రర్ జ్ఞాపకార్థం ఈ శిబిరం నిర్వహించామనని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు టీచర కుల్లాయప్ప, తెలిపారు.గ్రామంలో పురవీధుల గుండా విద్యార్థులతో కలిసి పెర్రర్, ఆశయాలు కొనసాగిస్తామని నినాదాలు చేశారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలు అందజేశారు. భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ వినూత్నంగా అత్యంత ఉపయోగకరంగా ఈ శిబిరం నిర్వహించడం చాలా సంతోషమని కొనియాడారు. పిల్లల చిత్రప్రదర్శన తిలకించారు. మానసిక వికాస మూలో భాగంగా పిల్లలు గేయాల భావించారు.







# ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం



**ఆలూరు మార్చి 24 సూర్య న్యూస్ :** ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారంనిర్వహిస్తున్నట్లు తాలూకా అధ్యక్షులు కత్తి రామాంజ నేయులు పిలుపునిచ్చారు. సోమవారం అయన మాట్లాడుతూ బుధవారం అర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఎమ్మార్పీఎస్ తాలూకాలోని కార్యకర్తలు, లీడర్లు తో సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చిస్తున్నట్లు ఆయన వెల్లడించారు కావున తాలూకాలోని ప్రతి మండల పల్లె నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొనాలని కత్తి రామాంజనేయులు కోరారు.

## క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ

# భాగస్వాములు కావాలి

**మహానంది మార్చి 24సూర్య న్యూస్:** క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణు కార్తికేయ, ఎం పి హెచ్ ఈ ఓ హుస్సేన్ రెడ్డి కోరారు. ప్రపంచ క్షయ (టిబి) నివారణ దినోత్సవం సందర్భంగా సోమ వారం వ్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సర్వే చేసి క్షయ వ్యాధి లక్షణాలున్న వారిని వైద్య సిబ్బంది. గుర్తించాలన్నారు. వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలకు సరిపడా మందులు ఉచితంగా ఇవ్వడమే కాకుండా ప్రతి నెలా వెయ్యి రూపాయలు చొప్పున ఆరు నెలలు వారి ఖాతాలో జమ అవుతాయన్నారు. మందులు క్రమం తప్పకుండా వేసుకునేలా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు.క్షయ ఒక అంటువ్యాధి అని, రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, కఫం, జ్వరం ఉండటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, ఉమ్మిలో రక్తం పడడం మొదలకు లక్షణాల ద్వారా గుర్తించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపురం ఎంపీ యూపీ స్కూల్ ఉపాధ్యాయులు, పి హెచ్ ఎన్ అమినాభి, ల్యాబ్ టెక్నీషియన్ సికిందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి

# ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ




**మణుగూరు మార్చి 24 సూర్య న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి సంయుక్త సహకారంతో గత జనవరి 5న కంటి ఆపరేషన్లు చేయించుకున్న పగిడేరు గ్రామ వాసులకు సోమవారం మణుగూరు ఏరియా హాస్పిటల్ నందు ఉచితంగా కళ్ళజోళ్ళను సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు అప్తమిక్ ఆఫీసర్ జి సంజీవరావు ప్రకటనలో తెలిపారు. సోమవారం జరిగిన కంటి వైద్య శిబిరంలో సుమారు వందమందికి కంటి పరీక్షలు నిర్వహించి 30 మందిని కంటి ఆపరేషన్ల కొరకు సిద్ధం చేసినట్లు నేత్ర వైద్యులు తెలిపారు. వేసవికాలంలో పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ తెలియజేశారు.

## కేబినెట్ మరియు అసెంబ్లీ...

# ఎస్సి వర్గీకరణ తీర్మానం

**మా పిల్లల భవిష్యత్తుకు పునాదులు బేడా బుడగ జంగం**

**రాయదుర్గం మార్చి 24 సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ప్రభుత్వ విప్ కు హర్షం వ్యక్తం చేస్తున్న బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి అసెంబ్లీ మరియు కేబినెట్ లో ఎస్సి వర్గీకరణ అంశంలో ఏ1 కేటగిరి లో చేర్చి మా కులానికి సంబంధించిన జేసీ శర్మ కమీషన్ నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపించడం పట్ల బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోనే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా బలగల్ల నాగయ్య మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు లేక పిల్లల చదువులకు,మరియు కుల అనుసంధానమైన ప్రభుత్వ పథకాలు అందుక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో జెసి శర్మ కమిషన్ నివేదికను ఆమోదించడం పట్ల గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయిడు , డిప్యూటి సిఎం శ్రీ పవణ్ కళ్యాణ్ ,ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్,రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, అందరికీ ఆంధ్ర ప్రదేశ్ బేడా బుడగ జంగాల నాయకులు,ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బలగల్ల జమ్మన్న, పెద్ద బాలయ్య,మారేష్,సురేష్, శంకర్,వెంకీ,రవి,చిన్న జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



## నగర పంచాయతీలో ఉన్న చెరువుల అక్రమ లను

# వెంటనే తొలగించాలి :సిపిఐ

**చింతలపూడి మార్చి 24 సూర్య న్యూస్:** చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువులను సర్వే చేసి చెరువు ముందు చెరువు వెనక ఉన్న ఆక్రమణలను తొలగించాలని సిపిఐ చింతలపూడి పట్టణ కమిటీ డిమాండ్. చింతలపూడి నగర పంచాయతీలో మొత్తం 21, చెరువులు ఉన్నాయని దీనిలో ఆర్ఎస్ నెంబర్ 798/2 విస్తీర్ణం 2.09 రావికోయకుంట 1513 విస్తీర్ణం 9 ఎకరాల 58 సెంట్లు మాదిగకుంట 1120 /2 నాచుకుంట ఇవి పూర్తిగా కనుమరుగయ్యి వివిధ పేర్లతో ఆన్లైన్ అడంగల్ లో నమోదయి ఉన్నాయని, చింతలపూడి పెద్ద చెరువు బోయగూడెం చెరువు, వేగి లింగేశ్వర స్వామి చెరువు మోహిద్దిన్ కుంట, ఈ చెరువుల ముందు భాగం వెనుక భాగం ఆక్రయించబడి బిల్డింగులు కట్టబడ్డాయి ఇంకా భవన నిర్మాణాలు జరుగుతున్నాయని మిగిలిన చెరువులు సైతం ఆక్రమించబడి సాగుభూములుగా మారుతున్నాయని, వీటిని సర్వే చేయాలని ఆక్రమణలు తొలగించాలని,18.3.2025 తేదీన సిపిఐ పట్టణ కమిటీ చింతలపూడి మున్సిపల్ కమిషనర్ కి కలిసి వినతి పత్రం ఇచ్చామని, కమిషనర్ సర్వేర్ల కొరత ఉన్నారని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారిని అడిగామని, కొంత సమయం కావాలన్నారని దీనిపై ఈరోజు జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి చింతలపూడి నగర పంచాయతీలో ఉన్న చెరువులను సర్వే చేయాలని చెరువుల ఆక్రమణలు తొలగించాలని చింతలపూడి నగర పంచాయతీకి సర్వేరును కేటాయించాలని కోరినట్లు సిపిఐ చింతలపూడి మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు తెలిపారు. ఈ వినతి పత్రాన్ని అడిషనల్ డైరెక్టర్ సర్వే డిపార్ట్మెంట్ అన్సార్ కి సమర్పించడం జరిగింది. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఐ చింతలపూడి పట్టణ నాయకులు తాడిగడప మాణిక్యాలరావు ఉన్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలి :సిపిఎం ధర్నా

**మంత్రాలయం మార్చి 24 సూర్య న్యూస్:** మండల కేంద్రం లో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి జయరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు ఇచ్చారు. అనంతరం మంత్రాలయం తహసిల్దార్ ఎస్ రవికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా నాయకులు అంజి బాబు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఇల్లు లేని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే తీర్చాలని, ప్రధానంగా మండలంలో నెలకొన్న తాగునీటి కొరత ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట కొత్త పైపులైను మరి ముఖ్యంగా మంత్రాలయం నుండి కల్లుదేవకుంట్ల గ్రామానికి మరియు కల్లుదేవకుంట్ల గ్రామం గుండా చిలకలడోణ గ్రామానికి వేసిన పాత యన్ ఏ పి పైపులైను తొలగించి కొత్త పైపులైను వేసి, అలాగే మంత్రాలయం మండల కేంద్రంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలలో నీటి ఎద్దడిని నివారించి, గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా చెల్లించాల్సినటువంటి పెండింగ్ బిల్లులు ఏవైతే ఉన్నాయో వాటిని తక్షణమే చెల్లించాలని, నియోజకవర్గ కేంద్రంగా మరియు మండల కేంద్రంగా ఉన్న మంత్రాలయంలో కనీసం వంద పడకల ఆసుపత్రి లేకపోవడం సిగ్గుచేటని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కడుబూరు మండల కార్యదర్శి తిక్కన్న, కార్యకర్తలు లక్ష్మన్న,అనిల్,ప్రాణేషు, అంజి, మారెప్ప, సురేషు, వీరేష్, దావీదు తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**లింగాల మార్చి 24సూర్య న్యూస్:** మండల పరిధిలో ని పార్నపల్లి, తాతిరెడ్డి పల్లె గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన భారీ ఈదురుగాలులకు వడగండ్ల వర్షానికి



నష్టపోయిన అరటిపంట తమల పాకుల పంటలను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సమస్య తీవ్రతను చరవాణి ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. బాధిత రైతులతో మాట్లాడిన మంత్రి పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు రెండు మూడు రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల కు అరటి పంట నేల కూలడం తో రైతుల కు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని అన్నారు. రైతుల నష్టం పూడ్చలేనిదని ఇన్పుట్స్ సబ్సిడీ ఎక్కువ వచ్చేలా చూస్తామని అన్నారు. రైతులందరూ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలని ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## భౌతిక కాయంకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం మార్చి 24 సూర్య న్యూస్** భౌతికకాయం కు పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ నివాళులర్పించి సంతాపం తెలిపారు. మృతుడు



ప్రధానోపాధ్యాయులు మురహార (62) భౌతికకాయానికి పూల మాలవేసి నివాళులర్పించి సంతాపం వెలిబుచ్చారు. సోమవారం రాయదుర్గం పట్టణం సెయింట్ పాల్స్ పాఠశాల ఏరియాకు చెందిన ఉపాధ్యాయుడు గుమ్మగట్ట మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఆకస్మిక మరణం చెందారు. ఆయన మృతి చెందిన సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కాలవ పట్టణానికి చెందిన పలువురు తెలుగుదేశం నాయకులతో కలిసి మృతుడు స్వగృహం కు చేరుకొని నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రజ్ఞశాలి, నిగర్వి, క్రమశిక్షణకు మారుపేరైన మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి, విద్యావేత్త ఉపాధ్యాయుడి అకాల మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు

## నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు


**రావులపాలెం మార్చి 24 సూర్య న్యూస్:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రావులపాలెం బస్ డిపో కు నూతనంగా సమకూర్చిన రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను



కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సులను సాలూరు,భద్రాచలం రూటుకు కేటాయించారని తెలిపారు.అలాగే త్వరలో రెండు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సులు కూడా అందుబాటులోకి రానున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి,మైగపుల గురవయ్య నాయుడు,నందం సత్యనారాయణ,ధరణాల రామకృష్ణ,కోట వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను అవమాన పరిచిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**జగ్గయ్యపేట మార్చి24 సూర్య న్యూస్** రెండు రోజులు క్రితం తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామం, గాంధీ కాలనీలో



అంబేద్కర్ విగ్రహానికి దుండగులు చెప్పుల దండ వేసి అవమాన పరిచిన సంఘటనపై సోమవారం స్థానిక వైసీపీ నేతలు నిరసన వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ సర్కిల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాల వేసి, నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నంబూరి రవి, కన్నమాల శామ్యూల్, చల్లా సుశీల, లాహెూరీ బద్దు నాయక్ శీలం మంగారావు, కొండమూరి సన్నీ, బాణావత్తు రాజు,బిఎస్ఎన్ఎల్ రామారావు,గంగోలు వినోద్,గోగుల వెంకయ్య, దార్ల ప్రసన్నకుమార్, ఎండి ఇమ్రాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ చెప్పులు దండ వేసిన దుండగులను పోలీసు వారు వెంటనే పట్టుకుని శిక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**జగ్గయ్యపేట మార్చి24 సూర్య న్యూస్** స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో పట్టణానికి చెందిన 23 మంది అర్హులకు 14 లక్షల14 వేల6



వందల 9 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తాతయ్య చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరోనిరుపేదలప్రాణాలునిలబడుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గొట్టే నాగరాజు,సామినేని మనోహర్ ,యానాల గోపీచంద్, కటికల అనిల్, మల్లెల కొండయ్య, సయ్యద్ అన్వర్, వేముల రామకృష్ణ, చిలుకూరి కార్తీక్, పితాని శ్రీనాథ్, గుంజ లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## భారీ యంత్రాల నడుమ జరుగుతున్న... ఇసుక డంపింగ్ నిలిపివేయాలి

### సొసైటీ ర్యాంపుల ద్వారా గ్రామస్థులకు ఉపాధి కల్పించాలి

### జిల్లా గ్రీవెన్స్ లో పిర్యాదు చేసిన మాజీ ఎంపీటీసీ రావులపల్లి రామమూర్తి

**మణుగూరు మార్చి 24 సూర్య న్యూస్:** మండలంలోని ఇసుక ర్యాంపుల నిర్వాహకులు అక్రమ సంపాదన కోసం బరితెగింపులకు పాల్పడుతున్నారని మాజీ ఎంపీటీసీ









రావులపల్లి రామమూర్తి ఆరోపించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ కు సొసైటీ ర్యాంపుల్లో జరిగే అక్రమాలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా రామమూర్తి మాట్లాడుతూ మండలంలోని ఆనంతారం, అన్నారం, దమ్మక్కపేట, చినరాయిగూడెం, ఇంకా మొదలయ్యే గిరిజన ఇసుక సొసైటీ ర్యాంపుల్లో ముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టిజిఎండిసి ప్రాజెక్టు అధికారి అండదండలతో కాంట్రాక్టర్లు గోదావరి నుండి రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాలతో ఇసుకను ఒడ్డు పైకి డంపింగ్ చేస్తున్నారని ఆక్షేపించారు. సొసైటీ ర్యాంపుల ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ర్యాంపులకు ప్రభుత్వం నియమనిబంధనలతో అనుమతులు మంజూరు చేశారన్నారు. కానీ గిరిజనులకు మోసపూరిత మాటలు చెప్పి ర్యాంపులను రైజింగ్ కాట్రాక్టర్లు దక్కించుకొని కోట్లు గడించాలనే లక్ష్యంతో నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ప్రభుత్వం ఒక్కపక్క సొసైటీ ఇసుక ర్యాంపుల్లో అక్రమాలు జరగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, కొంతమంది అధికారులు కాంట్రాక్టర్లతో చేతులు కలిపి ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్టర్లకు టిజిఎండిసి అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో ఇసుక డంపింగ్ చేయకుండానే ఆన్ లైన్ అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. దీనితో కాంట్రాక్టర్లు భారీ యంత్రాలు గోదావరిలో పెట్టి రాత్రి పగలు అనే తేడా లేకుండా లారీల ద్వారా ఒడ్డుపై డంపింగ్ చేస్తూ.. మధ్య మధ్యలో లారీలను ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తూ అక్రమ సంపాదనకు తెగబడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇసుక అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రామమూర్తి కోరారు.

## వినియోగదారుడా మేలుకో... అవగాహనే అసలైన అస్త్రం

### ప్రజల న్యాయం కోసం తెలంగాణ కన్స్యూమర్ ఫోరం అండగా ఉంటుంది

### జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ సుంకరబోయిన


**మహబూబాబాద్ మార్చి 24 సూర్య న్యూస్:** జిల్లాలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం వినియోగదారుల అవగాహన సదస్సు ఈరోజు పానని హైస్కూల్ లో జిల్లా వైస్ ప్రెసిడెంట్



బానోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడు తూ...... వినియోగదారుని పై జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల వినియోగదారుడు అప్రమతం గా ఉండాలని, ఏ విధమైన మోసం జరిగినా వారికి తెలంగాణ కన్స్యూమర్ ఫోరం అండగా ఉండి వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతామని, వినియోగదారుడు ఏ వస్తు కొన్న తప్పనిసరిగా దానికి సంబంధించిన రసీదు తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఏ వస్తువునైనా విక్రయించినచో వాటికి సంబంధించిన వివరాలను కన్స్యూమర్ ఫోరం దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. వినియోగదారుల అవగాహన సదస్సు ప్రతి మండలలోను, గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా టీమ్ కృష్ణయ్య, మంగునాథ్ రాథోడ్ అమృత, వెంకన్న, రాజ్ కుమార్, ఉప్పలయ్య, కృష్ణమూర్తి, లింగయ్య, మల్లేష్ రమేష్ ఈరు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే కార్యక్రమం

**దుత్తలూరు మార్చి 24 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా



తహశీల్దార్ వై నాగరాజు మాట్లాడుతూ, ప్రజా సమస్యలు పరిష్కారించడం కోసమే గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఆయన అన్నారు. కాబట్టి మండల ప్రజలు ప్రభుత్వం కల్పించినటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కారిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంనకు పెరిగిన రద్దీ

### కాలినడకతో బయలు దేరిన కన్నడిగులు

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 24 సూర్య న్యూస్** శ్రీశైలంలో ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు నిత్యం వేలాదిగా తరలివస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పాదయాత్రగా వస్తూ తమ భక్తి ప్రపత్తులను చాటుకుం టున్నారు. వందల కిలోమీటర్ల దూరం నుంచి ప్రతి ఏటా ఉగాది రోజున శ్రీశైలానికి చేరుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని కర్ణాటక భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆత్మకూరు నుంచి వెంకటాపురం, నాగలూటి, పెద్దచెరుపు, భీముని కొలను, కైలా ద్వారం మీదుగా శ్రీశైలానికి దుర్భేధ్యమైన అడవులను సైతం లెక్కచేయకుండా వస్తున్నారు. శ్రీశైలానికి వస్తున్న కన్నడ భక్తులకు దేవస్థానం భీముని కొలను, కైలా ద్వారం వద్ద తాగునీరు, అల్పాహారం, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. వేల సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో క్షేత్ర వీధులన్నీ రద్దీగా దర్శనమిస్తున్నాయి. కర్ణాటకతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివస్తున్నారు.







## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు దరఖాస్తులు స్వీకరించబడును

**రైల్వే కోడూరు మార్చి 24 సూర్యన్యూస్:** ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడు నందుగల కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం నందు 2025-26 సంవత్సరం అడ్మిషన్స్ కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం అయినది.ఈనెల నుంచి పాఠశాల నందు అడ్మిషన్స్ ఆరో తరగతి మరియు ఇంటర్ ఫస్టియర్ అలాగే 7, 8, 9 తరగతి లకు మిగులు సీట్ల కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం అయినది. కనుక ఆసక్తి ఉన్నవారు రేపటినుండి అప్లికేషన్స్ పాఠశాల నందు ఏప్రిల్ 11 లోపు ఇవ్వవలెను వివరాలకు నేరుగాని 99 49689295 గల ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి పాఠశాల ప్రిన్సిపల్ దీపా సంప్రదించాలన్నారు.



## కలెక్షన్స్ సీసీపీకి..ప్రశ్నలు మాకా..?

**విశాఖపట్నం/ద్వారకానగర్ మార్చి 24సూర్య న్యూస్:** జీవీఎంసీ,జోన్3,13వ వార్డు మధురానగర్ గురుద్వార్ సచివాలయం సంఖ్య 130 ప్లానింగ్ సెక్రటరీ రమణ ఆధ్వర్యంలో 1086/0800/బి/జడ్3/ఎస్.టి.ఏ/2024 ఫ్లోర్ కి రెండు జి ప్లస్ త్రీ నిర్మాణం కాలిబాట కలిగిన దారిలో అక్రమ అనాధికారిక నిర్మాణం జరిగింది సచివాలయం సెక్రటరీ రమణ సిసిపి డిసిపి ఏసీబీ స్థాయిలోనే ఈ అవినీతి జరిగిందని కార్పొరేటర్ సహకారంతో నిర్మాణం పూర్తయిందని సమాధానం చెబుతున్నారు ఈ నిర్మాణానికి జీవీఎంసీ సీసీపీ డిసిపి ఏసిపిలు కార్పొరేటర్ కలిసి ప్యాకేజీలు తీసుకున్నారని తెలియపరుస్తున్నారు నేను జీతభత్యాలు తీసుకోవడానికి వారు చెప్పిన పని చేయడానికి నా చేతుల్లో ఏమీ లేదు అని సెక్రెటరీ వివరణ ఇస్తున్నారు నిర్మాణంపై ఎనిమిది స్పందన ఫిర్యాదులు ఉన్నప్పటికీని అధికారులు ఎటువంటి చలనం లేదు ప్రజా పరిష్కార వేదిక నమ్ముకుని ప్రజలు ఎటువంటి ప్రయోజనం లేదు ప్రభుత్వం గుర్తించాలి ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ప్రజలను మభ్యపెట్టడానికే తప్ప ఎందుకు పనికిరాదని స్పందన ఫిర్యాదులను అధికారుల దగ్గరుండి ఫిర్యాదుదారునికి తెలియకుండానే క్లోజ్ చేస్తూ విరు అక్రమం నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారు అనే స్థానికులు మండిపడుతున్నారు





విశాఖ మహా నగర నడిబొడ్డున ద్వారకా నగర్,గురుద్వార్ ప్రధాన రహదారులు కానుకొని ఈ నిర్మాణం జరిగింది ఇటువంటి విశాలవంతమైన అతి ఖరీదైన ప్రాంతాల్లో ఇటువంటి అనాధికారిక నిర్మాణం ద్వారా బిల్డర్లు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు తద్వారా అధికారులు కూడా వారి దగ్గర నుండి భారీ ప్యాకేజీలు దండుకొని అక్రమ నిర్మాణాలకి సహకరిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు మీరు సొంత ఖజానా నింపుకుంటున్నారు ప్రభుత్వాలు ఇటువంటి అవినీతి అధికారులపై నిఘా పెట్టకపోవడమే దీనికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు ఏసీబీ ఇంటిలిజెంట్ వ్యవస్థలో పూర్తిగా విశాఖలో పనిచేస్తున్నాయా లేదా అన్న సందేహములో ప్రజలు ఉన్నారు అధికారులు కార్పొరేటర్లు కలిసి ఇటువంటి నిర్మాణాలు దగ్గరుండి చూసుకుంటూ బిల్డర్లకు సహకారులుగా నిలుస్తున్నారు కోట్ల రూపాయలను సంపాదిస్తున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని సహకరించిన అధికారులపై శాఖా పరమ చర్యలు తీసుకొని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ కార్యక్రమ ఆహ్వానాన్ని...

## తిరస్కరించాలి - ఎస్ డి పి ఐ డిమాండ్

**హొళగుంద మార్చి 24 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ కార్యక్రమ ఆహ్వానాన్ని ముస్లిం మైనార్టీల నాయకులు, కార్యకర్తలు తిరస్కరించాలని ఎస్ డి పి ఐ డిమాండ్




చేసింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు పత్రిక సమావేశాన్ని వారు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్డీపీఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ జె.పి.సి.కమిటీ వక్ఫ్ సవరణ బిల్లు 2024 నందు ముస్లిం సమాజానికి అత్యంత ప్రమాదకరమైన మరియు రాజ్యాంగ విరుద్ధంగా బిజెపి నాయకులు ప్రతిపాదించిన 14 సవరణలను ఏకపక్షంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జె పి సి)నందు ఆమోదించుకొని,2025 మార్చి 25వ తేదీన పార్లమెంట్ సమావేశాలలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం పొందేందుకు బిజెపి సిద్ధంగా ఉందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తున్న టిడిపి ప్రభుత్వం,కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఈనెల పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు తమ వైఖరిని నారా చంద్రబాబు నాయుడు ప్రకటించని కారణంగా,టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం సమాజం నిరాకరించాలని కోరుతూ సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తీర్మానించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రెహమాన్,కార్యదర్శి కే.సలాం మరియు హఫీజ్,అల్లాబకాష్, తదితరులు పాల్గొన్నారు.

## హెయిర్ బస్సులకు.. ఫాస్ట్ ట్రాక్ నిల్

**ఫాస్ట్ ట్రాక్ లేకపోవడం తో నిలిపిన టోల్ ప్లాజా సిబ్బంది ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**

**ఎట్టకేలకు బస్సు ల కు ఫాస్ట్ ట్రాక్ వేయించుకొని బస్సులను కదిలిస్తున్న బస్సులనిర్వాహకులు**



**రామాపురం మార్చి 24 సూర్య న్యూస్:** కర్నూలు, చిత్తూరు జాతీయ రహదారి బండపల్లి వద్ద ఉన్న టోల్ ప్లాజా లో రాయచోటి కి చెందిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులకు ఫాస్ట్ ట్రాక్ లేకపోవడం తో అన్ని ఆర్టీసీ హెయిర్ బస్సులను టోల్ ప్లాజా సిబ్బంది ఆపివేసి పక్కన కు పేట్టించారు. ఈ సందర్భంగా అన్ని బస్సులకు నగదు లేకపోవడం తో బస్సులన్నీ ఆపేశారు అసలే వేసవి కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆయా బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు బస్సు డ్రైవరు కండక్టర్ల మధ్య వాగ్వాదం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఒక్కసారిగా అన్ని బస్సులకు ఫాస్ట్ ట్రాక్ లేకుండా పోవడం చర్చనీయంగా మారింది చివరకు బస్సు నిర్వాహకులు యజమానులు టోల్ ప్లాజా వద్దకు చేరుకొని సమస్యను పరిష్కారం చేసుకొని ఒక్కొక్క బస్సును టోల్ ప్లాజా దాటించే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు.

## సహాయక కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం మార్చి 24 సూర్య న్యూస్:** పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవేకింగ్ (పారా) సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన వరద సహాయక కిట్లను వరద ప్రభావిత ప్రాంతాల




సచివాలయాలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. వరద ముంపు సమయంలో అత్యవసర పరిస్థితులలో ఈ కిట్ల ద్వారా సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ కిట్లను వినియోగించుకునేలా ఏర్పాటు చేసిన పారా సంస్థను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు,ధరణాల రామకృష్ణ, మైగపుల గురవయ్య కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు




**పామిడి మార్చి 24 సూర్య న్యూస్:** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం కావడంతో ఆలయ అధికారి క్రిష్టప్ప రామేశ్వర స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పలాభిషేకాలు అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి దేవాలయం శ్రీకృష్ణదేవరాయల కాలంలోని ప్రసిద్ధిగాంచినది ఇప్పటివరకు ప్రతి సోమవారం ఏదో అలంకరణ చేసి స్వామివారిని అలంకరించడం వస్తుంది. ఇక్కడ ఉన్నటువంటి భోగేశ్వర స్వామిని కొలుచుకుంటే వారి కుటుంబాలు సుఖ సంతోషంగా ఉంటాయని భక్తులు విశ్వాస నమ్మకమని తెలియజేశారు.

### ప్రభుత్వాసుపత్రిలోని శానిటేషన్ సిబ్బంది

## సమస్యలు పరిష్కరించాలి

**జగ్గయ్యపేట మార్చి24 సూర్య న్యూస్** స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతం ఇవ్వాలని



ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంటుకు, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ పనిభారంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హాస్పటల్ విస్తరణతో శానిటేషన్ వర్కర్లకు పని భారం ఎక్కువైందని, ప్రస్తుతం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసేందుకు ఇప్పుడున్న వారు కాకుండా ఇంకా అదనంగా సిబ్బంది అవసరం ఉందన్నారు. ఖాళీగా ఉన్న వాటికీ కూడా శానిటేషన్ వర్కర్స్ ని నియమించాలనీ, వర్కర్స్ కు కాంట్రాక్టర్ పిఎఫ్ జమ చేయడం లేదని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పీఎఫ్ను జమ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 20 వేలు ఇవ్వాలి, ఈఎస్ఐ లో వైద్య సౌకర్యం అమలయ్యేలా చూడాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి గౌస్మియా, మండల నాయకులు సోమోజు రామనాథం, ప్రభుత్వ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి

**రీ సర్వే కి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి : జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు మార్చి 24 సూర్య న్యూస్ :** పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు



తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 55, కర్నూలు ఆర్డీఓ వద్ద 20, పత్తికొండ ఆర్డీఓ వద్ద 9, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 4 రీ



ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు... అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ లో ఉన్న వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 18, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 16, పత్తికొండ ఆర్డీఓ వద్ద 12, డిపిఓ వద్ద 3, డిఎస్ఓ వద్ద 2, ట్రైబల్ వెల్ఫేర్, డిఎంహెచ్ఓ, డిఈఓ, హౌసింగ్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున




పెండింగ్లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ సర్వేకి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విరాళాలు అందించిన భక్తాదులు

**దైవ బలం ఉన్నంతవరకు ఎవరు ఏమి చేయలేరు**

**దేవుని నమ్మిన వారు ఎప్పుడు చెడిపోరు**

**పామిడి మార్చి 24 సూర్య న్యూస్** మండల పరిధిలో ని అనుంపల్లి గ్రామం నందు గత మూడు సంవత్సరాలనుండి ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం జరుగుతుంది.



అనుంపల్లి గ్రామానికి చెందిన గడ్డం సత్యనారాయణ రెడ్డి అనంతపురం పట్టణం లో నివసిస్తూ నిర్మాణ రంగం ఉన్నందున ఈరోజు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తోటి నిర్మాణ సంస్థల అధినేతలతో 25వేల రూపాయలు విరాళం ఇప్పించడం జరిగింది.. అనంతపురం పట్టణం ఎస్ వి జి ఎస్ కన్స్ట్రక్షన్ తమ్మినేని సిద్దార్థ్ చౌదరి 10,000 వేల రూపాయలు బిల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ యజమాని శ్రీ. రాకెట్ల రమేష్ 5,000 వేల రూపాయలు మరియు రియల్టర్ ఓబిరెడ్డి 10,000 విరాళాలు అందించారు అనంతరం భక్తాదులు మాట్లాడుతూ ఎన్ని కోట్లు సంపాదించిన ఎవరేమి చేసిన చివరకు మట్టిలోనే కలిసిపోయేది మంచి చేసిన చెడు చేసిన ప్రాణం ఉన్నప్పుడు చేయాలని గత పెద్దలు చెప్పేవారు కూడా దేవాలయానికి స్వచ్ఛందంగా ఇవ్వాలని ఉద్దేశంతోనే విరాళాలు అందించాం ఎందుకంటే ఈ మధ్యకాలంలో మానవులకు ఎంత సహాయం చేసినా కొంతమంది ద్రోహం చేసిన వారికి వెన్నుపోటు అప్పుడు దేవునికి చేతనైన మన సహాయం అనుకున్నప్పుడు కుమ్మటి కుటుంబాలు మంచి జరుగుతుంది చెప్పడం మన వింటూనే ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అనుంపల్లి గ్రామస్తులు మాజీ సర్పంచ్ సుంకప్ప, పామిడి మండలం ఉపాధ్యక్షులు కాయల మహేష్, మాజీ చెరువు ప్రెసిడెంట్ భాస్కర్ యాదవ్, ఐటీడీపి నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల శివ తదితరులూ పాల్గొన్నారు.

### హొళగుంద మండల ఎస్సైగా...

## బాధ్యతలు చేపట్టిన జి.దిలీప్ కుమార్

**హొళగుంద మార్చి 24 సూర్య న్యూస్:** మండల నూతన ఎస్ఐగా జి.దిలీప్ కుమార్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా మండలంలోని ఆయా గ్రామాల వారు శాంతియుతంగా ఉండాలన్నారు. అలాగే గొడవలు, ఇతర పార్టీపరమైనటువంటి వర్గవిభేదాలకు





తావివ్వకుండా పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందించాలని కోరారు. ముఖ్యంగా అక్రమ మద్యం,మట్కా – గుట్కా ఇతర వాటిపై కూడా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి శాంతి భద్రతల నడుమ మండలం ప్రశాంతంగా ఉండేందుకు తాము కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన ఎస్ ఐ ను కలిసిన తెదేపా నాయకులు:** మండలానికి కొత్త ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన జి దిలీప్ కుమార్ ను సోమవారం తెదేపా నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పోలీసులు సేవలను అందించి, మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్.పంపాపతి,దిడ్డి వెంకటేష్,ఎర్రిస్వామి,జే.ఆంజనేయులు,తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పంచకర్ల

**93వ వార్డులో 2 కోట్ల 69 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులులకు శంకుస్థాపనలు**

**పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు**

**విశాఖపట్నం/పెందుర్తి మార్చి 24 సూర్య న్యూస్:** సానిక 93 వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా గార్ల చేతులు మీదుగా శంకుస్థాపనలు జరిగాయి ఈ కార్యక్రమంలో స్థానికులను ఉద్దేశించి



మాట్లాడుతూ వార్డు లో ఉన్నా పనులను త్వరగాపూర్తిచేయాలని. నాయ్యత ప్రమాణనాలు పాటించాలి అని అధికారులు సుచించారు. ఇంకా ఎమైనా పనులు ఉంటే ప్రతిపాదనలు తయారు చెయ్యాలి అని కార్పొరేటర్ రాపర్తి కన్నా కు సుచించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి తాసిల్దార్ ఆనంద్, జోనల్ కమిషనర్ హైమావతి,ఈ ఈ చిరంజీవి.మాజి కార్పొరేటర్ రాపర్తి శైలజా. వార్డు అధ్యక్షులు నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ టి బి దినోత్సవ ర్యాలీ

**చౌడేపల్లి మార్చి 24సూర్య న్యూస్:** టి బి దినోత్సవ సందర్భంగా ర్యాలీ మరియు సమావేశం జరిగింది. టి బి లక్షణాలు క్రింది విధంగా ఉంటాయి. 15 రోజులు మించి దగ్గు, సాయంత్రం వేల జ్వరం,గళ్ళలో రక్తం, అకారణంగా బరువు తగ్గడం వంటివి. టి బి మందులు




అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితం పుట్టిన బిడ్డకు తొలి రోజే టీకాలు వేయడంతో చిన్న వయసులో టి బి నుంచి రక్ష. టి బి వ్యాధిగ్రస్థులకు నెలకు 500 రూపాయలు అకౌంట్ లో జమ చేస్తుంది ప్రభుత్వం. దీనిని పౌష్టికాహారం కోసం వినియోగించించు కోవాలి. టి బి పేషెంట్ల వివరాలు నిక్షయ్ ఆప్ లో సేకరణ. పేషెంట్లు పౌష్టికాహారం తో పాటు ప్రోటీన్లు ఎక్కువ గల పదార్థాలు తీసుకోవాలి. కార్యక్రమంలో పాల్గొన్నవారుడాక్టర్. జి పవన్ కుమార్, సి.హెచ్.ఓ .పార్వతమ్మ,పి.హెచ్.యన్. కృష్ణవేణమ్మ,సూపర్ వైజర్ రెడ్డెమ్మ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం 2005

## రికార్డుల పరిశీలన

**చౌడేపల్లి మార్చి24 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులు తమ విధినిర్వహణ లో జవాబుదారీతనం, జవాబుదారీతనం ఉండాలని సమాచార హక్కు చట్టాన్ని ఏర్పాటు చేశారు. ఐతే ఈ మధ్య



వెలుగు సంఘాలలో,రైతుఉత్తత్తి దారుల సేవా సంఘాలలో నిధులు దుర్వినియోగం పై వ్యార్తాకథనాలు రావడం తో వార్తాకథనాలు రాసిన జర్నలిస్టు పై దాడి చేసిన సంఘటన నేపత్యం లో మొదటి సారి 14 మంది పైన,రెండవ సారి ఐదు మంది పైన యఫ్.ఐ.ఆర్ అయ్యింది. ఈ విషయమై వెలుగు రైతుఉత్పత్తి దారుల సంఘం లో సమాచార హక్కు చట్టం 2005 ద్వారా రికార్డుల వెరిఫికేషన్ కొరకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సదరు కార్యాలయం అధికారులు రికార్డు పరిలీలనకు 24 వ తేది రమ్మని తెలియజేశారు. ఈ రోజు సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ అధ్యక్షురాలు ఉత్తరాది గీత,ఉత్తరాది హరిప్రసాద్ ల సమక్షం లో రికార్డుల తనిఖీ చేయడం జరిగింది. ఐతే వారు ఇచ్చిన సమాచారాని,రికార్డులకు చాలా వరకు తేడాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని,అలాగే సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం స్వచ్ఛందముగా వెల్లడించవలసిన 17 అంశముల నివేదికను ఇవ్వలేదని,అసంపూర్తి సమాచారం ఇచ్చారని,మొదటి అప్పీళ్ళు చేశామని తెలిపారు.

# ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్‌లో స్థిరపడండి

**: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**








**కర్నూలు మార్చి 24సూర్య న్యూస్ :** ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి, భవిష్యత్ లో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 13 ల్యాప్ టాప్ లను, 12 సెల్ ఫోన్లను జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతుల కొరకు 13 ల్యాప్ టాప్ లను ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా ఇంటర్ కోర్సు పూర్తి చేసిన 12 మంది విభిన్న ప్రతిభావంతులకు సెల్ ఫోన్లను అందజేయడం జరిగిందన్నారు... ఒక్కొక్క ల్యాప్ టాప్ దాదాపుగా 58 వేల రూపాయలు ఉంటుందన్నారు.. విద్యార్థులు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్ లను వినియోగించుకుని వారి ప్రొఫెషనల్ కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థానంలో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు ల్యాప్ టాప్ లను అందజేస్తూ ఎక్కడ చదువుతున్నారు. ఏమి చదువుతున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.. బాగా చదువుకోవాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**కాకినాడ బ్యూరో మార్చి 24 సూర్య న్యూస్** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్



షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 482 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

### వి.కే వెంకటరామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా

## ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు: వి కే.ప్రదీప్ రెడ్డి

**యాడికి మార్చి 24 సూర్య న్యూస్ :** మండలంలోని వేములపాడు గ్రామంలో వీకే వెంకటరామిరెడ్డి స్వగృహమునందు సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం







జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించిందని నిర్వాహకులు తెలియజేశారు. వి.కె వెంకటరామిరెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 20 మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగిందని ఇంత భారీ రీతిలో స్పందన లభిస్తుందని మేము కూడా ఊహించలేదని వి.కె వెంకట్రామిరెడ్డి కుమారుడు వి.కె ప్రదీప్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాన్న ఎన్నో సేవా కార్యక్రమాలు పోరాటాలు పేద ప్రజల కోసం చేశారని ఆయన జ్ఞాపకార్థం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా దాతల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన కార్యక్రమంలో ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సిపిఐ నాయకులు, కార్యకర్తలు, వేములపాడు గ్రామ ప్రజలు, వి.కె వెంకటరామిరెడ్డి అభిమానులు పాల్గొనడం జరిగింది. వారి అందరికీ పేరుపేరునా వీకే ప్రదీప్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు

### మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా

## అవగాహన ర్యాలీ

**జగ్గయ్యపేట మార్చి24 సూర్య న్యూస్** స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదక






ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. కళాశాల విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వివిధ ప్రజాసంఘాల నాయకులతో ఈ ర్యాలీ నిర్వహిం చారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లై కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉక్కు కళా వేదికలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ ప్రణయ్ తేజ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు భగత్ సింగ్ చిత్రపటానికి ట్రైనీ ఐపీఎస్ అధికారిణి మనిషారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనిషా రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోనే దేశం కొరకు ఉరి కంబాన్ని ముద్దాడారని, విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ వినియోగం జీవితాన్ని నాశనం చేస్తుంది అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక స్కిల్ ఉంటుందని దాన్ని గుర్తించి ముందుకెళ్లి లక్ష్యాన్ని చేరుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. ఐద్వా నాయకులు ఎస్ నాగమణి, విశ్వ భారతి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జల్లా తిరుపతిరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.మహిళలు, యువత, విద్యార్థులు ఏకతాటిపై నిలబడి పోరాడితే సాధించలేనిది ఏమీ లేదన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు అందరూ సహకరించి డ్రగ్స్ నిర్మూలన కొరకు పనిచేస్తే డ్రగ్స్ ను నిర్మూలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వరరావు, చిల్లకల్లు ఎస్సై టి సూర్య శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, ఆలీ, ప్రజా సంఘాల నాయకులు ఎం సోమేశ్వరరావు, కె లింగారావు, షేక్ గౌస్ మియా, కె శ్రీనివాస్, దంతాల నరేంద్ర, కాకనబోయిన వెంకటేశ్వర రావు, కోటా రవికుమార్, షేక్ మీరా సాహెబ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని అంతం చేద్దాం

**రాయదుర్గం మార్చి 24 సూర్య న్యూస్** ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ %ణతీ%.మెర్సీన సుధ మరియు %దీ% యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ %చీ%.రమేష్ గారి ఆధ్వర్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ %చీ%.రమేష్ మాట్లాడుతూ టీబీ ని అంతం చేద్దాం టీబీ ఓడిపోతుంది దేశం- గెలుస్తుంది అనే నినాదంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయలుదేరి పాత బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది అలాగే టీబీ ల్యాబ్ సూపర్వైజర్ %వీ ఖ% సత్యనారాయణ మాట్లాడుతూ టీబీ వ్యాధి నిర్ధారణ వ్యక్తి క్రమం తప్పకుండా మందులు వాడటం వలన వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు అలాగే నిక్షయ్ పోషణ యోజన (%చీృ% )పౌష్టికాహార నిమిత్తం ప్రతినెలకు వెయ్యి రూపాయల చొప్పున 6 నెలలకు గాను 6000/- ప్రభుత్వం సహాయం అందిస్తుందని టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి.శ్రీకాంత్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్ఇండెంట్ %ణతీ%. మెర్సీన సుధ, టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ %చీ%.రమేష్ సూపర్వైజర్ %దీ% శ్రీకాంత్ నాయక్ మరియు ఐసిటిసి కౌన్సిలర్ కె. కృష్ణమూర్తి ఐసిటిసి %బా% అల్తాఫ్ హుస్సేన్ ,



,%ఖూఎజ% మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్ రాజ్ మరియు హెూమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగజ్యోతి ,నర్సింగ్ సూపరింటెండ్ రమణమ్మ మరియు టీబీ సిబ్బంది టీబి ల్యాబ్ సూపర్వైజర్ %వీ ఖ% సత్యనారాయణ,టీబీ ల్యాబ్ టెక్నషియన్ %వీ ఖ +% సురేష్ బాబు ,టీబీ ట్రీట్మెంట్ హెల్త్ అసిస్టంట్ ఎం. శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు ప్రమీల, విజయలక్ష్మి ,తులసి, ఆశా వర్కర్లు ,మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాసులు , వరప్రసాద్, %శ-తీుఎ% టెక్నీషియన్ కిరణ్, ఆసుపత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## దివిసీమలో పంట కాలువలకు మోక్షం

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో ఎస్.డీ.ఎం.ఎఫ్ నిధులు మంజూరు**

**రూ.39.90 లక్షలతో 16 పంట కాలువల పూడికతీత**

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం మార్చి 24సూర్య న్యూస్:** రాబోయే ఖరీఫ్ సీజనుకు సమర్ధవంతమైన సాగునీటి వ్యవస్థ అందించేందుకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి





బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లోని 16 పంట కాలువల పూడికతీత పనులకు స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్ నిధులు రూ. 39.90 లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో సౌత్ ఛానల్ నెంబర్ 1, 2 పంట కాలువలు, సిద్ధయ్య కోడు ఛానల్, సౌత్ ఛానల్ 6,7 నెంబర్ల కాలువలు, ఏటిమొగ బ్రాంచ్, పెద్దకమ్మవారిపాలెం బ్రాంచ్, మందపాకల 1,2,3,4,5 నెంబర్ల పంట కాలువలు, సెంట్రల్ ఛానల్ డైరెక్ట్, సొర్లగొంది బ్రాంచ్, దీనదయాళపురం బ్రాంచ్, దిండి బ్రాంచ్ పంట కాలువల పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈఈ పొన్నూరు రవితేజ పర్యవేక్షణలో పనులు వేగవంతం చేశారు. ఈ పనులను బుధవారం అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెంలో నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రేపల్లె వెంకటేశ్వరరావు, రైతులు పరిశీలించారు.

### ముక్కవారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో...

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**రైల్వేకోడూరు మార్చి 24 సూర్య న్యూస్:** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా సందర్భంగా ప్రజలకు టీబీ వ్యాధి పట్ల అవాహన కార్యక్రమం డాక్టర్ జొన్న గడ్డల



రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం డాక్టర్ మాట్లాడుతు టీబీ వ్యాధి లక్షణాలు గురించి వివరించండి జరిగింది 2 వారలుకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మంద గించుడం, బరువు తగడ్డం, దగ్గనపుడు కల్లెలో రక్తం పడడము ఈ లక్షణలు ఉంటే ముక్క వారి పల్లి ప్రాథమిక ఆసుపత్రి లో ఉచితంగా గళ్ళ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది స్పుటం పాజిటివ్ వస్తే 6నెలలు ఉచితతంగా టీబీ మందులు ఇవ్వడం జరుగుతుంది సీబీనాట్, ర్టీపీసీర్, ద్వారా నిర్ధారణ చేయడం జరుగుతుంది, టీబీ వ్యాధి గ్రస్తులకు చికిత్స సమయం లో ప్రభుత్వం నెలకు 1000/ చొప్పున పోషకాహారం కొరకు ఆర్థిక సాయం వ్యాధి గ్రాస్తుల బ్యాంకు అకౌంట్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజలు తో ప్రతిజ్ఞ చేయండి జరిగింది.ఈ కార్యక్రమం సిబ్బంది, బి. వెంకటసుబ్బయ్య (ఆరోగ్య విస్తరణ అధికారి) స్టాఫ్ఫ నర్స్, ల్యాబ్ ఆంజనేయులు ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 28న అవనిగడ్డ లో జాబ్ మేళా

**డిస్ట్రిక్ట్ కలెక్టర్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ**

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నంమార్చి 24 సూర్య న్యూస్:** నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను



ది. 28. 03. 2025 శుక్రవారం నాడు అవనిగడ్డ లోని "ప్రభుత్వ డిగ్రీ కళాశాల" నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ కలెక్టర్ మెజిస్ట్రేట్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్ తెలియజేసారు.ఈ జాబ్ మేళాలో, ముత్తూట్ మనీ లిమిటెడ్, కెఎల్ గ్రూప్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, %ఝూూాణజ% సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ మరియు పీజి పూర్తిచేసిన 19 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, మార్చ్ 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 63006 18985, 79955 34572 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## సతీష్ రెడ్డిని విమర్శించే అర్హత నీకు లేదు

**తెదేపా ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి పై వైసీపీ నేత హేమాద్రి రెడ్డి కామెంట్స్**

**పులివెందుల మార్చి24సూర్య న్యూస్:** వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పైన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారు.సతీష్ రెడ్డి ని కానీ, సతీష్ రెడ్డి కుటుంబ



సభ్యులను కానీ విమర్శించే అర్హత రాంగోపాల్ రెడ్డికి లేదుసతీష్ రెడ్డి కుటుంబం నేపథ్యం, చరిత్ర తెలుసుకొని విమర్శలు చేస్తే బాగుంటుంది.నీలాగా సతీష్ రెడ్డి భూకబ్జాలు చేయలేదు,2002-23 దొంగ బియ్యం తరలిస్తూ ఉంటే చెక్పోస్ట్ వద్ద అవి పట్టుకున్నది వాస్తవం కాదా 2016-17 సంవత్సరంలో ముఖ్యమంత్రి ఫోటో పెట్టి ఇరిగేషన్ అధికారులను బ్లాక్మెయిల్ చేసింది వాస్తవం కాదా తెలుగుదేశం పార్టీలో రాంగోపాల్ రెడ్డి కోవర్ట్ సతీష్ రెడ్డి 1999 నుంచి 2019 వరకు ఏ రోజు కూడా చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళ్లి పులివెందులలో పోటీ చేస్తానని చెప్పి బీఫారం అడగలేదు.2009లో తెలుగుదేశం పార్టీ లో ఒక వ్యక్తి చెరితే అతన్ని కొత్త బిచ్చగాడు అన్నది వాస్తవం కాదా.వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పులివెందులలో అనేక అభివృద్ధి పనులు చేయడంతో మెజార్టీ వైఎస్ కుటుంబానికి పెరుగుతూ వచ్చింది... వైఎస్ కుటుంబం వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించారు, పులివెందులను అభివృద్ధి చేశారు.. కాబట్టి వైఎస్ కుటుంబానికి మెజార్టీ పెరుగుతూ పోయింది.. నిన్న మెజార్టీ తగ్గిందని మాట్లాడావ్.. రాష్ట్రంలో ఎన్నికలు ఏ విధంగా జరిగాయో రాష్ట్ర ప్రజలకు తెలుసు నీకు తెలుసు తెలుగుదేశం పార్టీలో దొంగగా ఎదుగుతున్నావు.. తెలుగుదేశం పార్టీలో పని చేసిన వారిని నువ్వు గుర్తించుకోవడం లేదు.సతీష్ రెడ్డి పై అనవసరపు ఆరోపణలు చేస్తే ఊరుకోం.

### గ్రామ సమస్యలపై గ్రామ సభ నిర్వహించిన...

# జగ్గంపేట గ్రామ పంచాయతీ

**పారిశుద్ధ్య కార్మికులకు ఉగాది కానుకగా నూతన వస్త్రాలు నగదు పంపిణీ**

**కాకినాడ బ్యూరో /జగ్గంపేట మార్చి 24 సూర్య న్యూస్** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి బచ్చల నాగరత్నం అధ్యక్షతన గ్రామసభను పంచాయతీ సెక్రెటరీ శివ నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని గ్రామీణాభివృద్ధికి పలు అంశాలపై చర్చించి తీర్మానలు చేశారు. మొదటి అంశంలో ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంపై చర్చించారు. రెండో అంశం కింద మురుగు కాలువలు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు, ఘనవ్యర్థాల నిర్వహణపై చర్చించారు. అలాగే మూడో అంశంగా గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణంతోపాటు ఇంకుడుగుంతలు, పంటకుంటల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాల కల్పన, పశువుల పెంపకంపై చర్చించారు. ఉపాధిహామీ పథకంపై అవగాహన గ్రామాల అభివృద్ధిలో కీలకంగా మారిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం



అమలు రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రణాళికలు తయారు చేస్తున్నట్టు తెలియజేశారు. గ్రామసభల ద్వారా ప్రజలందరికీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించి ఉపాధి హామీ పనులకు గ్రామసభల ద్వారా ఆమోదం పొందేందుకు ఒకేసారి వీటిని నిర్వహిస్తోంది. ప్రభుత్వం ఉపాధి పనులు క్రమపద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించింది. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద పనిదినాలు కల్పించనున్నారు. అనంతరం ఉగాది పండుగ పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు, 500 రూపాయలు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, చెలికాని హరిగోపాల్, దేగల సత్తిబాబు, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, బద్ది సురేష్, వార్డ్ నెంబర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రికి ప్రగాఢ సానుభూతి

**తెలిపిన తాతి రెడ్డి, తులసి రెడ్డి**



**నంద్యాల టౌన్ మార్చి 24 సూర్య న్యూస్ :** గత మూడు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ సతీమణి షహనాజ్ మృతి చెందడంతో విషాదంలో ఉన్న మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ ను ఆయన స్వగృహం హైదరాబాదులో కలిసి ప్రగాఢ సానుభూతి మనోధైర్యం గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరీనాథ్, తాతి రెడ్డి, తులసిరెడ్డి ఏపీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలిస్తున్న

# మండల విద్యాధికారిణి జ్యోతి



**సి. బెళగల్ మార్చి 24 సూర్య న్యూస్** మండలంలోని బురాన్ దొడ్డి, బ్యాతోలి గ్రామాలలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధి కారిణి జ్యోతి ఆకస్మితక తనిఖీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల యొక్క రాత నైపుణ్యాన్ని, రాత నైపున్యాన్ని పాఠశాలలో నిర్వహించే పలు రికార్డులను తనిఖీ చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల హాజరును, ఉపాధ్యాయుల హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం

# వెంటనే ఆదుకోవాలి

**: అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి**

**బుక్కరాయసముద్రం మార్చి 24 సూర్య న్యూస్ :** జిల్లా లోని యల్లనూరు మండలం నీర్జాంపల్లి గ్రామానికి చెందిన వెంగప్ప లక్ష్మీనారాయణ రైతులు కొతకొచ్చిన పంట అకాల



వర్షానికి నెలపాలవడంతో నిన్నటి రోజు మనస్తాపం గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందే విషయం తెలుసుకున్న ఆలూరు సాంబ శివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించారు అనంతరం మీడియా తో మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రైతులను ప్రభుత్వం ఆదుకుంది ప్రస్తుత కూటమి ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకున్న పాపాన లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతులు లక్షలు పెట్టుబడితో 20 ఎకరాల్లో పంట వేస్తే అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసుకుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు సచివాలయాల్లో ఆర్బికేలను ఏర్పాటు చేసి రైతన్నలకు కష్టాలు వస్తే వెంటనే అధికారులు వెళ్లి ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి పదిరోజుల వ్యవధిలోనే పంట నష్టం పరిహారం అందించాం ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతన్నల కష్టాలను తీర్చకుండా గాలికి వదిలేసింది అని వాపోయారు రైతులకు భరోసా ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది ఇప్పటికైనా కూటం ప్రభుత్వం రైతులను వారం రోజుల్లో ఆదుకొని నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇప్పుడు ఆదుకుంటే రాబోయే రోజుల్లోరైతన్నలు ఇలాంటి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడకుండా ఉంటారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోలేని గార్లదిన్నె గ్రామం..!

**డోన్ మార్చి 24 సూర్య న్యూస్ :** నియోజకవర్గపరిధిలోని గార్లదిన్నె గ్రామంలో కొంతమంది బడా నాయకుల వల్ల మా గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని




గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మా గ్రామంలో ఎవరు సర్పంచ్ అయినా పెత్తనం మాత్రం బడా నాయకులదే అని అలాగే గ్రామ రెవిన్యూ అధికారులకు మా బాధలు ఎన్నిసార్లు విన్నవించుకున్నా మా బాధలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కేవలం బడా నాయకుల చెప్పిందే రెవెన్యూ కు వేదం.. కోట్లల్లో ప్రభుత్వ సొమ్మును గ్రామ అభివృద్ధి పేరుట దోచుకున్న వైన్యం మా గ్రామాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు అన్ని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు... గ్రామంలో అభివృద్ధి అంటూ కట్టిన మా గ్రామం వైపు చూసే అధికారి నాయకుడే లేదయ్యా కాసులలో మునిగితేలుతున్న అధికారులు కొంచెం మా గ్రామం వైపు చూడండి అయ్యా అన్ని గార్లదిన్నె గ్రామస్తుల ఆవేదన చెందారు. ప్యాపిలి మండలం గార్లదిన్నె ప్రజలకు అండగా నిలచి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చూడాలని ఆ గ్రామస్థులు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ని ఇక్కడి అధికారులను ఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు. గార్లదిన్నె గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో గార్లదిన్నె గ్రామంలో మాజీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రజల సాక్షిగా అభివృద్ధి చేశామని మాకు తెలియజేశారని మా గ్రామంలో అభివృద్ధి అనేది ఎక్కడైనా జరిగింటే ఆ బిల్లులు చేసిన అధికారులు తక్షణం ఇక్కడికొచ్చి ఆ అభివృద్ధిని మాకి చూపించాలని మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరిట దాదాపుగా 7 లక్షల పైనే కొన్న పనిముట్లు ఎక్కడ ఉన్నాయంటూ మాకు తెలియజేయాలనిగ్రామనికి చెందిన గ్రామ కంటము భూములు (సర్వే నంబర్ 565-5), ప్రభుత్వ భూములు, ఇనామ భూములు గత 60 సంవత్సరాలుగా గ్రామం వీరి చేతుల్లోనే ఉండటంతో వీళ్ళ కుటుంబంలో ఒకరు గ్రామ రెవెన్యూ అధికారి, ఒకరు సర్పంచుగా ఉండటంతో ఆ భూములను వీళ్ళ పేరిట వీళ్లకు చెందిన బంధువుల పేరిట పట్టాలు నమోదు చేసుకొని అనుభవిస్తున్నారని ఇకనైనా వారు అన్యాయంగా దోచేసిన పొలాలను తిరిగి గ్రామస్తులకు చెందే విధంగా చూడాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని గ్రామస్తులు కోరారు. మాపై తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టించే దుస్థితి నెలకొందని ఇంత అన్యాయం జరుగుతున్న మా గ్రామాన్ని మాత్రం ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని గ్రామానికి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామస్తులు రామమోహన్, చంద్రుడు, రాంపుల్లయ్య, రాంబాబు, రఘు, రాముడు, నరేంద్ర, వెంకటేష్, శ్రీనివాసులు, వీరన్న, ప్రభాకర్, నాగార్జున, గ్రామ మహిళలు ఆ గ్రామంలో జరిగే అన్యాయాన్ని మీడియా ద్వారా తెలిపారు.

# కష్టాల కడలిలో పంచాయతీ కార్యదర్శులు

## ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామ పంచాయతీలు- నిధులు లేక సొంత డబ్బులు వెచ్చిస్తున్న వైనం

## సర్వేల పేరిట అదనపు భారం- పాలకవర్గాలు లేవు ... ప్రత్యేకాధికారులు పట్టించుకోరు

**మహబూబాబాద్ మార్చి 24 సూర్య న్యూస్:** గ్రామ కార్యదర్శులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమయానికి నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామ పంచాయతీలలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులే కొన్ని నెలల తరబడి ట్రాక్టర్ డీజిల్‌తో పాటు ఇతరత్రా మరమ్మతుల కోసం సొంత డబ్బులను వెచ్చిస్తున్నారు. దీనికి తోడు అధికారులు అప్పగిస్తున్న పలు సర్వేలతో ఇబ్బందులు పడుతున్నారు. జీపీ కార్మికులకు కొద్ది నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పని చేయించడానికి కార్యదర్శులు పడుతున్న కష్టాలు అన్నీ..ఇన్నీ కావు..గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి అయిదు నెలలు గడచిపోయింది. ప్రత్యేకాధికారులు ఉన్నా లేనట్లుగానే వ్యవహరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు 5 నెలల నుంచి, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24 నెలల నుంచి పంచాయతీలకు రావడం లేదు. దీంతో పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామాభివృద్ధిలో ప్రముఖ భూమిక పోషించే పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుత పరిస్థితుల్లో కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో గ్రామాల అభివృద్ధి పనులతో పాటు మరమ్మతులు తదితర వ్యవహారమంతా సర్పంచ్‌లు, పాలకవర్గాలు చూసుకునేది.. గత ఫిబ్రవరి 1వ తేదీతో పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియగా, ఆ వెంటనే ప్రభుత్వం ప్రతీ గ్రామానికి ప్రత్యేకాధికారిని నియమించింది. ఇతర శాఖలో కీలకంగా ఉన్న గెజిటెడ్ అధికారులకే అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు గ్రామాలపై సరైన దృష్టి సారించలేకపోతున్నారు. తమ మాతృ శాఖలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఎప్పుడో ఒక సారి గ్రామాలకు వెళ్తు సలహాలు, సూచనలకు మాత్రమే పరిమితమవుతున్నారు.

**అంతా తామై..:-** పంచాయతీ పాలన భారం అంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడుతోంది. అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలతో పాటు మరమ్మతు పనుల నిర్వహణ బాధ్యత, సిబ్బంది జీతభత్యాలు, పన్నుల వసూళ్లు, ఆదాయ, వ్యయం లావాదేవీలు, నెలవారి చెల్లింపులు తదితర విషయాలన్నీ పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తోంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో మరీ అప్పులు చేసి జీపీ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కార్యదర్శులు వాపోతున్నారు.

**నిలిచిపోయిన నిధులు:-** గ్రామ పంచాయతీలకు రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నిలిచిపోయాయి. ట్రాక్టర్‌కు అవసరమైన డీజిల్‌తో పాటు పల్లె ప్రకృతి వనాలు, పారిశుధ్య నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్లు, చెత్త దంపింగ్ యార్డులు, శ్మశానవాటిక నిర్వహణ, వాటర్ ట్యాంక్‌ల క్లోరినేషన్ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులే నిర్వహిస్తున్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు 5 నెలల నుంచి, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు 24 నెలల నుంచి పంచాయతీలకు రావడం లేదు. దీంతో గ్రామ పంచాయతీల ఖాతాల్లో నిధుల కొరత ఏర్పడింది. జీపీ కార్మికుల జీతాలు ఇవ్వలేక, ట్రాక్టర్ల నెలవారీ కిస్తీలు కట్టలేక కార్యదర్శులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వసూలైన పన్నులు, ఇతరత్రా ఆదాయం సాధారణ ఖర్చులకే సరిపోవడం లేదు. ఏదైనా మరమ్మతులు, అత్యవసర అవసరాలకు పంచాయతీ కార్యదర్శులే తమ జేబులో నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటు పాలకవర్గాలు లేక, నిధులు రాక, అటు ప్రత్యేకాధికారులు పట్టించుకోక అడకత్తెరలో పోకచెక్కలా కార్యదర్శులు నలిగిపోతున్నారు.

**సర్వేలతో సతమతం:-** మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందాన పంచాయతీల పాలనతోనే అష్టకష్టాలు పడుతున్న పంచాయతీ కార్యదర్శులపై సర్వేల భారం మోపుతున్నారు. దీంతో వారు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. తమ శాఖలకు సంబంధం లేని సర్వేలను అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటా మిషన్ భగీరథ నల్లాల వివరాలను నమోదు చేసే విషయంలో కార్యదర్శులే కీలకంగా వ్యవహరించారు.

**సర్వేల నుంచి మినహాయించాలి:-** ప్రభుత్వం నిర్వహించే పలు సర్వేల నుంచి పంచాయతీ కార్యదర్శులను మినహాయించాలి. ఇప్పటికే పంచాయతీ పాలన భారం మోయలేక పోతున్నాం. ప్రత్యేకాధికారులు సలహాలు, సూచనలకే పరిమితం అవుతున్నారు. దీంతో గ్రామాలలో అత్యవసర పనుల కోసం సొంత డబ్బులను ఖర్చుపెడుతున్నాం. పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి మా పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయింది. పంచాయతీ రాజ్ శాఖ పనులే కాకుండా ఇతర శాఖలకు సంబంధించిన పనులను సైతం మాతో చేయించడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మాపై పని భారం తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.

# క్షయ వ్యాధి గురించి తెలుసుకుందాం

**- ప్రజలకు అవగాహన కల్పిద్దాం - ప్రభుత్వాసుపత్రి వైద్యులు డా. న్యూటన్,డా.బిందు మాధవి**

**హొళగుంద మార్చి 24 సూర్య న్యూస్ :** క్షయ వ్యాధి గురించి ప్రజలు తెలుసుకుని అవగాహన కలిగే ఉండాలని ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ న్యూటన్ మరియు డాక్టర్ బిందు మాధవి





అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రపంచ క్షయరోగా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందితో గ్రామ పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. అనంతరం వైద్యులు డాక్టర్ న్యూటన్ డాక్టర్ బిందు మాధవి మాట్లాడుతూ క్షయ ఒక అంటువ్యాధి ,క్షయరోగి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపింపచేస్తాయని, రెండు వారాలకు మించి దగ్గు గళ్ళ జ్వరము బరువు తగ్గుట ఆకలి తగ్గడం భూమిలో రక్తం పడటం మొదలు వి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి ప్రభుత్వం అందించే ఉచిత గల పరీక్ష ఎక్స్రే ఫోటో తీయించుకొని చయవాది ఉన్నవారు ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా పొందవచ్చునని అన్నారు. క్షయ వ్యాధి నుండి రోగి ప్రత్యక్ష పర్యవేక్షణలో మందులు వాడి వ్యాధి నుండి విముక్తి పొందవచ్చునని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం క్షయ వ్యాధి అవగాహనపై ఎన్నో కార్యక్రమాలను చేపడుతోందని ప్రతి ఒక్కరూ చేయగారి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతకన్నా ముందు టీబి నిర్మూలన సృష్టికర్త డాక్టర్ రాబర్ట్ కాక్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రశేఖర్ సూపర్వైజర్లు అబ్దుల్ కరీం బాషా, గోపాల్, ఏఎన్ఎంలు ఈరమ్మ, మంగమ్మ, ఆశా వర్కర్లు, ఎమ్మెల్. హెచ్. పి. ఎల్ .యు. తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాండే హై స్కూల్ నందు

# 200 ఈద్ కిట్లు పంపిణీ కార్యక్రమం

**నంద్యాల టౌన్ మార్చి 24 సూర్య న్యూస్** తాహెరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ జి ఓ ఎస్ లోని నారాయణ పాండే హై స్కూల్ యాజమాన్యం వారు డాక్టర్




వి. యాఖుబ్ మరియు వారి సోదరులు వి. ఇసాక్ వలి రమదాన్ నెల సందర్భంగా నిరుపేద ప్రజలకు వారు జకాత్ రూపంలో 200 ఈద్ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ వి యాకుబ్ మాట్లాడుతూ ఇస్లాం ధర్మానుసారం సంపాదించినా మొత్తం నుండి జకాత్ తీయవలసివుంటుంది కావున ఈ జకాత్ రూపంలో తీసిన డబ్బుతో గత మూడు సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఈద్ కిట్లను పంపిణి చేయటం ఆనాయితీగా జరుగుతుందని దీని ఫలితంగా పేద కుటుంబాలు కూడా అందరిలాగే పండుగను జరుపుకోగలరని తెలిపిరి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముస్లిం మాతాపెద్దలు మౌలానా అబూబకర్ సిద్ధిఖ్ హాఫీజ్ మహబూబ్ పీరా పాల్గొన్నారువారి చేతులమీదుగా పేద ప్రజలకు అందజేశారు. ప్రముఖ ముస్లిమ్ మత పెద్దలు, మౌలానా అబూబకర్ సిద్ధిఖ్ హాఫీజ్ మహబూబ్ పీరా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వీరు ఈ చేస్తున్న సేవలు అభినందించదగినవని అల్లా కృప ఆశీస్సులు వీరిపై ఎల్లవేళలా ఉండాలని తెలిపిరి ఈ కార్యక్రమంలో రాయల్ %డ%నారాయణ స్కూల్ అధినేత ఇషాక్ వలి, యూసుబ్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఇరిగేషన్, డ్రైనేజీ, వ్యవసాయ రంగాలకు మహర్దశ

**పులిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ సమావేశం**

**అవనిగడ్డలో పుట్టి పెరిగిన అంబటి రాంబాబు ఇరిగేషన్ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరించారు**

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.12 కోట్లతో ఇరిగేషన్ రంగ అభివృద్ధి చేస్తున్నాం**

**రూ.38 కోట్లతో ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి కృషి**

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 24సూర్య న్యూస్:** జగన్ పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రైతాంగానికి తీవ్ర నష్టం కలిగిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం అవనిగడ్డ మండలం పులిగడ్డలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయం వద్ద జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన అంబటి రాంబాబు గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఈ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఇప్పటికే ఓఅండ్ఎం, ఫ్లడ్ డ్యామేజ్ రిలీఫ్ ఫండ్, స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్ నిధులు రూ. 12 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పరిపాలనలో చిల్లులు పడి శిథిలమైన లాక్ గేట్లు కూడా మార్చలేదని, తమ కూటమి ప్రభుత్వంలో దాదాపు అన్ని నూతన లాక్ గేట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పులిగడ్డ ఆక్విడెక్టును రూ. కోటీ పది లక్షలతో పూర్తిస్థాయిలో ఆధునీకరణ పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మరో ప్రధాన సమస్య అవుట్ ఫాల్ స్లూయిజులను పూర్తిస్థాయిలో పునర్నిర్మాణం చేసేందుకు తాను రూ. 38 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయించి ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, జల వనరుల శాఖ మంత్రి స్పందిస్తూ నాబార్డ్ ద్వారా గాని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కానీ నూతన అవుట్ ఫాల్ స్లూయిజులు నిర్మిస్తామని ప్రకటించారని తెలిపారు. 1960లో సముద్రపు కరకట్ట నిర్మాణానికి పూర్వం నాగాయలంక, కోడూరు మండలాల్లోని చివరి భూములు సముద్రపు నీటితో నిండి ఉండేవని, సముద్రపు కరకట్ట



నిర్మాణం తర్వాత నుంచి గత టీడీపీ ప్రభుత్వం వరకు ఎకరానికి 40 బస్తాలు పండిన 5 వేల ఎకరాల సాగు భూమి గత వైసీపీ పరిపాలనలో జరిగిన ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్వహణ నిర్లక్ష్యం కారణంగా సాగుకు నోచుకోలేదని తెలిపారు. సముద్ర మట్టాలు క్రమేపి పెరుగుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా నూతన ఔట్ ఫాల్ స్లూయిజులను నిర్మించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. వైసీపీ పరిపాలనలో కొనసాగిన నిర్లక్ష్యంతో అవనిగడ్డ నియోజకవర్గ రైతాంగం ఎదుర్కొన్న ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ గత ఐదేళ్లలో తాను ఏయే సమస్యలపై పోరాటం సాగించానో ఆయా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పులిగడ్డ ఆక్విడెక్టుపై ధర్నా చేస్తామంటే ఎక్కువమంది రైతులు ఆక్విడెక్టు పైకి ఎక్కితే పడిపోతుందని నివేదికలు ఇచ్చి ధర్నాకు అనుమతి ఇవ్వని నాటి పాలకులు ఆక్విడెక్టు అభివృద్ధి మాత్రం మరిచిపోయారన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.కోటి 10 లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్టు సమగ్ర అభివృద్ధికి పనులు ప్రారంభించడం తమ మొదటి విజయం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాలు రైతుల అవసరాలు గుర్తించి ఎప్పటికప్పుడు పనులు చేయిస్తూ రైతును రక్షించే గురుతర బాధ్యత నిర్వహించాయన్నారు. నీటి సంఘాలను వైసీపీ పాలకులు కొనసాగించకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. క్షేత్రస్థాయిలో నీటి సంఘాల ఆవశ్యకతను గుర్తించి కూటమి ప్రభుత్వం నీటి సంఘాలను పునరుద్ధరించిందన్నారు. వ్యవసాయ ఆధారిత నియోజవర్గంలో రైతుల అవసరాలు తీర్చడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ పాలకుల తీరుతో గత ప్రభుత్వంలో అవనిగడ్డ నియోజవర్గంలో నలుగురు రైతులు ఆత్మహత్యకు పాల్పడగా వారి కుటుంబాలకు నారా లోకేష్, పవన్ కళ్యాణ్ రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేశారని, అయినప్పటికీ గత ప్రభుత్వం, గత స్థానిక ప్రజాప్రతినిధి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పట్టించుకున్న దాఖలు లేవన్నారు. తమ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు అయినంపూడి భాను ప్రకాష్, బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావులను ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతుల మీదుగా ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ చల్లపల్లి డీఈఈ జే.బాబూ నాయక్, మచిలీపట్నం ఇరిగేషన్ శాఖ డీఈఈ వీరాంజనేయులు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఏఈఈలు పొనుగుమాటి చిరంజీవి, విన్నకోట రాంకుమార్, పొన్నూరు రవితేజ, ప్రసాద్, విజయ్, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


## సిసి రోడ్లు వేసి డ్రైనేజీలు కాలువలు

# నిర్మించాలి:సిపిఎం

**హలహర్వి మార్చి 24సూర్య న్యూస్** మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో సిసి రోడ్లు వేసి డ్రైనేజీలు కాలువలు నిర్మించాలిని సిపిఎం మండల నాయకులు కృష్ణ,మైనా పెర్కొన్నారు.సోమవారం హలహర్వి మండలం చింతకుంట గ్రామ సచివాలయ కార్యదర్శి శ్రీనివాసు లుకు వినతిపత్రం సమర్పించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా హాలహర్వి మండలంలోని చింతకుంట గ్రామంలోని మల్లమ్మ గుడి,ఎస్సీ కాలనీ,రజక వృత్తిదారుల వీధిలో మరియు వివిధ ప్రాంతాల్లో సిపిఎం పార్టీ నాయకులు పర్యటించి ప్రజల ద్వారా సమస్యలు తెలుసుకున్నారు.హాలహర్వి మండలంలో 5 వేలకు పైగా అత్యధిక జనాభా కలిగిన రెండవ అతిపెద్ద గ్రామం చింతకుంట గ్రామంలో ఎక్కడ చూసినా సీసీ రోడ్డు లేకపోవడంతో రోడ్లు మొత్తం హస్తవ్యస్తంగా తయారయ్యాయి ప్రతి ఇంటి ముందు మురుగనీరుతో రోడ్డు మొత్తం మురుగుమయం నెలకొంది.కొన్నిచోట్ల గ్రామీణ ఉపాధి హామీ ద్వారా సిసి రోడ్లు వేసిన వాటికి డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వేసిన సిసి రోడ్లపైనే మురుగునీరు వెళ్లడంతో సిసి రోడ్లు మొత్తం మురుగునీరుతో కూరుకుపోయిందిని,మల్లమ్మ గుడి సమీపంలోని సిసి రోడ్డు స్మశాన వాటి వరకు పూర్తి చేయకుండాఅర్ధాంతరంగానిలిపివేశారు.గ్రామంలోని ఎక్కడ చూసినా ప్రధానంగా సిసి రోడ్లు లేక సమస్యగా మారింది ఆరోపించారు.అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 258 మంది విద్యార్థులకు గాను ఇద్దరే టీచర్లు ఉండడం చాలా సిగ్గుచేటు 258 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్ల ద్వారా నాణ్యమైన విద్య అంది పరిస్థితి లేదు అన్నారు.దీని ద్వారా విద్యార్థులు నష్టపోయేటువంటి పరిస్థితి ఏర్పడింది.వెంటనే సిసి రోడ్లు వేసి డ్రైనేజీ కాలువలు నిర్మించాలి.మల్లమ్మ గుడి దగ్గర నిలిచిపోయిన సిసి రోడ్డు పూర్తి చేయాలి. ప్రాథమిక పాఠశాలలో టీచర్లు నియమించాలని.గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని.లేనియెడల గ్రామంలో ఉన్నటువంటి ప్రజల్ని ఐక్యం చేసి ఆందోళన చేయబడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాగరాజు,మురుగన్,శివ,హేమాంద్రి,గోవింద్,ఉలిగప్ప,చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలోకి భారీగా చేరికలు





**బుక్కరాయసముద్రం మార్చి 24 సూర్య న్యూస్** మండలం నుంచి గత కొద్దికాలం నుండి యువత బిజెపిలోకి చేయడం చాలా విశేషంగా ఉంది కూటం ప్రభుత్వంలో యువత బిజెపి వైపు అడుగు వేయడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నారు అదేవిధంగా బుక్కరాయసముద్రం లోని యువత జవాజి సోము నరసింహ లోకేష్ బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలోకి చేయడం జరిగింది ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్నా పరిపాలనలో ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలందించడంలో బిజెపి పార్టీ ఉందని వారి పాలనలో మేము కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీకి తమవంతు కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ యువనేత దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం రోడ్డున ధర్నా నిర్వహించిన

# కాలనీవాసులు

**ధర్మవరం మార్చి 21 సూర్య న్యూస్** ఎండాకాలం గత రెండు నెలలుగా తీవ్రం కావడంతో పట్టణంలోని 40 వార్డులలో కొన్నిచోట్ల నీటి కొరత తీవ్రంగా ఉంది. ఇందులో భాగంగా కేతిరెడ్డి కాలనీ ఎల్ ఫోర్ విభాగంలో దాదాపు 70 కుటుంబాలు నివసిస్తున్నాయి. రెండు నెలలుగా తాగునీరు, కొళాయి నీరు రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుదకు ఎండ వేడిమిని కూడా లెక్కచేయకుండా ధర్మవరం-చెన్నై కొత్తపల్లి ప్రధాన రహదారిలో మహిళలు వందల సంఖ్యలో రెండు గంటలసేపు ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహించడంతో వాహనాలన్నీ కూడా పూర్తిగా స్తంభించిపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ధర్నా నిర్వహిస్తున్న మహిళలతో ఎంత నచ్చజెప్పిన వారు వినకపోవడంతో ధర్నాను ఉధృతం చేశారు. చివరకు సమస్య పరిష్కారం కొరకు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు, డి ఈ వీరేష్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ధర్నా చోటుకు చేరుకున్నారు. అనంతరం వారు అధికారులతో నీటి విషయం చెప్పినా కూడా.. ఎందుకు పట్టించుకోవడంలేదని, తాము పేదవాళ్లం కాబట్టే పట్టించుకోలేదన్న వాదనలు చెలరేగాయి. కనీసం ట్రాక్టర్ ద్వారా రెండు నెలలుగా అరకొరగా నీరును పంపిణీ చేయడం ఎలాగా అని వారు అధికారులను నిలదీశారు. మొత్తం మీద బాధితులతో అధికారులు నచ్చజెప్పి సమస్యను పరిష్కరించే విధంగా తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నాను మహిళలు విరమించారు.



## పిటీషన్లకు చట్టపరిధిలో...

# న్యాయం చేయండి

**జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న**

**జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 60,పిటీషన్లు**

**పుట్టపర్తి క్రైమ్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ గారు జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

## నాయి బ్రాహ్మణుల కులానికి చెందిన కులవృత్తి సెలూన్ షాపులు...

# వేరే కులాల వారు పెట్టకుండా చర్యలు

**కాకినాడ బ్యూరో మార్చి 24సూర్య న్యూస్** నాయి బ్రాహ్మణ కులానికి చెందిన కులవృత్తికి సంబంధించిన సెలూన్ షాపులు ఇతర కులాల వారు పెట్టకుండా చర్యలుతీసు కొనవలసినదిగా కోరుచున్నాము.ప్రస్తుత పరిస్థితుల్లో సెలూన్ షాపులు వేరే కులాల వారు నిర్వహిస్తూ మా కులానికి అన్యాయం చేస్తున్నారు కావున వారికి అనుమతులు మంజూరు చేయకుండా ఉండేలా పంచాయతీ మరియు మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకు ప్రతి పనిలో నాయి బ్రాహ్మణులు సమాజానికి ఉపయోగపడుతున్నారు. సమాజంలో వివాహ క్రతువుల్లో గాని శుభ అశుభ దైవ కార్యక్రమాలలో అదే విధంగా దేవాలయాల్లో హిందూ ధర్మ పునరుద్ధరణ కోసం అనునిత్యం పాటు పడుతున్న నాయి బ్రాహ్మణ సమాజం యొక్క ఆవేదన అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది పిఠాపురం నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఎన్నికైన పవన్ కళ్యాణ్ ఉపముఖ్య మంత్రిగా మరియు పంచాయితీ రాజ్ మంత్రిగా పనిచేస్తున్న నియోజకవర్గం లోని నా కులానికి అన్యాయం జరుగుతుంది ఎక్కడో ఉండి ఫ్రాంచైజీలు అమ్ముకుంటూ ఈరోజు పిఠాపురంలో భారీ ఎత్తున సెలూన్ షాపు నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని నా సోదరులకు తెలిసి ఫ్రాంచైజీ



వారిని మర్యాదపూర్వకంగా అడిగినప్పుడు నీ ఇష్టం వచ్చినట్టు చేసుకో మేము ఆగేది లేదు అని చాలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం శోచనీయం ఎన్నో ఏళ్లుగా కులవృత్తినీ నమ్ముకుని జీవనం సాగిస్తున్న నాయిబ్రాహ్మణ బ్రతుకులు ఏమి కావాలి కోట్లాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి నిర్వహణకు పూనుకునే సెలూన్ షాపులకు అనుమతులు మంజూరు చేయరాదని ఉపముఖ్యమంత్రి కొణిదెలపవన్ కళ్యాణ్ ని పురపాలకశాఖ మంత్ర పొంగూరు నారాయణ ని కోరుచున్నాము కులవృత్తి వేరు వ్యాపారం వేరు మా జీవనోపాధి కోసం మేము మాకులవృత్తిని నమ్ముకుని మేము ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్నాము మీరు మా కులవృత్తిని దోపిడీ చేస్తూ వ్యాపారం చేస్తామంటే సహించేది లేదు కాదని మీరు పిఠాపురంలో మా కులవృత్తిని వ్యాపారంగా మార్చి వ్యాపార నిర్వహణ కొరకు పూనుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాల నాయి బ్రాహ్మణులే కాకుండా మాతో కలిసి వచ్చే ఇతర కులవృత్తుల వారిని చేతి వృత్తులు వారిని కలుపుకుని అడ్డుకుంటాం అందుకు బీసీ కులాల పెద్దలు అందరికీ తెలియజేసి భవిష్యత్ కార్యాచరణ అమలు అమలు కోసం చర్యలుతీసుకోవడం జరుగుతుందని ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట అధ్యక్షులు సుందరపల్లి వి వి యస్ గోపాలకృష్ణ తెలియజేసారు.

# నేలను తాకుతున్న విద్యుత్ వైర్లు..!

**ప్రమాదం జరిగితే స్పందిస్తారా..?**

**కొయ్యిలే విద్యుత్ స్థంబాలు..తేటతెల్లమైన అధికారుల నిర్లక్ష్యం**





**చౌడేపల్లి మార్చి 24సూర్య న్యూస్ :** అనునిత్యం విద్యుత్ షాక్ వలన ఎందరి ప్రాణాలు హరించుకు పోతున్నాయో మనం టీవి ల్లోనూ,పత్రికల్లోనూ చూస్తున్నాము.ఐతే ఇంతజరుతున్ననూ విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుతెన్నలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది.మండల కేంద్రం సమీపం లో బోయకొండ రోడ్డు లో వై.యస్సార్ కాలనీ సమీపం లో విద్యుత్ వైర్లు నేలను తాకుతున్నాయి.అంతే కాకుండా విద్యుత్ వైర్లను కొయ్యిలను నాటి వాటికి కట్టి ఉంచడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తెలుస్తుంది.కేబుల్ వేసేటప్పుడు 30 మీటర్లు దాటితే ఖచ్చితంగా విద్యుత్ స్థంభం వేయాలనే నిబంధనలు ఉన్నా చౌడేపల్లి మండలం లో అటువంటి నిబంధనలు అధికారులు పాటించడం లేదు.కనీసం 60-70 మీటర్ల కేబుల్ వైర్లును 11కేవి విద్యుత్ స్థంబానికి కట్టి మధ్యలో కొయ్యిలు నాటి వాటికి విద్యుత్ వైర్లు అమర్చడం జరిగింది.అక్కడ బీడు ప్రాంతం కాబట్టి పశువులు మేతకు వెళ్తుంటాయి.అప్పుడు ఏదైనా ప్రమాదం సంభవిస్తే తర్వాత స్పందిస్తారా? కేబుల్ వైర్లు వేసేటప్పుడు నిబందనలు అమలు చేశారా? ఈ విషయం పై అధికారులను చరవాణి లో సంప్రదించగా అందుబాటులో లేరు.

## క్షయ వ్యాధి లేని సమాజం నిర్మిద్దాం:డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్


**పులివెందుల మార్చి 24సూర్య న్యూస్:** క్షయ వ్యాధి లేని సమాజం నిర్మిద్దాం అని నగరిగుట్ట, బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాలల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతకుమార్ లు పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రాంత క్షయ వ్యాధి నివారణ విభాగం ఆధ్వర్యంలో ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తల చే పాత ప్రాంతీయ ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించి పుర వీధుల గుండా మహాత్మా గాంధీ కూడలి వరకు చేరుకుని అక్కడ మానవహారం ఏర్పాటు చేసి క్షయ లేని సమాజం నిర్మిద్దాం, టీబీ నివారణ మనందరి బాధ్యత, టీబీ అంతం మనందరి పంతం అనే నినాదాలు పలికారు. ఈ కార్యక్రమం లో టీబీ ఎంపీహెస్ నాగుల నాయక్, భాగ్యలక్ష్మి, నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యాశాల సూపర్ వైజర్ లు సతీష్, కృష్ణవేణి, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సుమలత,సుబ్బారెడ్డి, బాదల్ వలి,ల్యాబ్ టెక్నీషియన్ రాధా రాణి,నాగేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా

## ఎన్నికైన శాకీర్ ను సన్మానించిన సిపిఎం పార్టీ నాయకులు

**ఆలూరు (రూరల్)మార్చి 24 సూర్య న్యూస్:** ఆలూరు పట్టణంలోని స్థానిక కామ్రేడ్ జ్యోతిబాసు భవన్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆలూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన షాకీర్ ను సిపిఎం నాయకులు సోమవారం సన్మానించారు. అదేవిధంగా ఏకగ్రీవానికి సహకరించిన న్యాయవాదులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి హనుమంతు, తాలూకా నాయకులు కే.పి. నారాయణస్వామి మాట్లాడుతూ న్యాయవాది షాకీర్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘంలో, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి యువజన సంఘంలో, కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘంలో అదేవిధంగా సిపిఎం పార్టీలో పని చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికై తనవంతు కృషి చేయాలనీ వారు కోరారు. వీరి పై నమ్మకం తో ఏకగ్రీవం చేసిన న్యాయవాదులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ, ఈరన్న, నాగరాజు, వీరేష్, విట్టల్, యువజన సంఘం నాయకులు మైన, వెంకటేష్,మహిళా సంఘం నాయకురాళ్ళు షేకన్ బీ, గౌసియా బీ తదితరులు పాల్గొన్నారు.



## మానవ సేవే మాధవ సేవ అప్సర్ పుట్టినరోజు సందర్భంగా

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మార్చి 21 సూర్య న్యూస్** పట్టణం లో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో అప్సరు పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు నాగరాజు, మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు సహకారంతో సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అప్సరు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు జయశంకర్, మాట్లాడుతూ అన్నదానము రక్తదానంచేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమాజ సేవకులు, అప్సరు, కన్నా వెంకటేష్ జయశంకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# పోరాట యోధులు కామ్రేడ్ వి కే వెంకటరామిరెడ్డి

## ద్వితీయ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరము...సేవలను గుర్తుచేసుకున్న సిపిఐ నాయకులు

**యాడికి మార్చి 24 సూర్య న్యూస్ :** పేదల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల పోరాటయోధుడు కామ్రేడ్ వీకేవెంకట రామిరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని స్మృతులను గుర్తుకు చేసుకుంటూ వందలాదిమంది వి కే అభిమానులు ,నాయకులు, కార్యకర్తలు, సోమవారం ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో వికే ప్రదీప్ రెడ్డి స్వగృహం ఆవరణములో ఏర్పాటుచేసిన సమావేశంలో కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీకే ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 80మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి, మార్పు డెవలప్మెంట్ ట్రస్టు చైర్మన్ అమర్నాథరెడ్డి, తాడపత్రి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట్రాముడు యాదవ్, తాడిపత్రి సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, గుత్తి మండల కార్యదర్శి రాందాస్ సిపిఎం మండల




కార్యదర్శి బషీర్ అహ్మద్, సామాజిక వేత్త కుల శేఖర్ నాయుడు, మాట్లాడుతూ కామ్రేడ్ వికె వెంకటరామిరెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంపై ఆకర్షితులై అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ లో క్రియాశీలకంగా పని చేశారన్నారు. యాడికి మండలం వేముల పాడు గ్రామపంచాయతీ సర్పంచుగా, సింగిల్ విండో అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలోనూ, భూస్వామ్య పెత్తందారులకు , అ ప్రజాస్వామిక పాలకులకు, వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల్లో ముందు వరుసలో నిలిచారని, నిత్యం ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన ఉద్యమాలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయన్నారు. అమరజీవి కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి స్ఫూర్తితో ఆ కుటుంబం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో భాగమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు , సామాజికవేత్త, జూటూరు అబ్దుల్ రజాక్ సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుళాయి రెడ్డి, సిపిఐ నాయకులు సర్పంచ్ సాంబశివుడు సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్ సిపిఎం నాయకులు మామూళ్ల నారాయణస్వామి వీకే అభిమానులు సానుభూతిపరులు, సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఆటో యూనియన్ ఆధ్వర్యంలో...
# చలివేంద్రం ఏర్పాటు

**గోరంట్ల మార్చి 24 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో బస్టాండ్ కూడలిలో సోమవారం గోరంట్ల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం టౌన్ సర్వీస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి లో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోరంట్ల సీఐ బోయ శేఖర్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ బోయ శేఖర్ మాట్లాడుతూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానానికి చేర్చడమే కాదు దాహార్తి తీర్చడం కూడా బాధ్యతగా తీసుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలిపారు. అలాగే ప్రయాణికులను తీసుకు వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఓవర్ స్పీడ్ వెళ్లకుండా ఓవర్ లోడ్ తో వెళ్లకుండా నిబంధనలు పాటించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణ ఆటో యూనియన్ నాయకులు మరియు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# యువకులలో పేట్రేగిపోతోన్న బైక్ రేసింగ్

**ఆకతాయిల బైక్ రేసింగ్ తో ఇబ్బంది పడుతున్న ప్రజలు, రోడ్డుపై నడిచేవారు**

**హొళగుంద మార్చి 24 సూర్య న్యూస్:** స్థానికంగా యువకులు తమ వద్ద ఉన్న వినూత్న బైకులతో రోడ్డుపై విచిత్రంగా శబ్దాలను కలుగ చేస్తూ రోడ్డు పై వచ్చిపోయే వారికి తీవ్ర






ఇబ్బందులను కలగజేస్తున్నారు. అంతేకాకుండా స్థానికంగా గుడి పాఠశాల వివిధ కాలనీలో అనే తేడాలు లేకుండా తమకు ఇష్టం వచ్చిన రీతిలో బైకులను నడుపుతూ జనాలను అయోమయానికి గురి చేస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది కుర్రాళ్ళు అయితే ఏకంగా వాహనాల సైలెన్సర్ పైపులను తీసి మరి అధిక శబ్దంతో రోడ్డుపై వేగంగా ప్రయాణిస్తూ స్థానికులు భయపడే రీతిలో వాహనాలను నడపటం కుర్రాళ్ల వంతై అయింది. సోమవారం పదవ తరగతి పరీక్షలను రాసి పాఠశాల ఆవరణ గేటు నుండి బయటకు వస్తున్న విద్యార్థులకు ఆకతాయిలు నడిపిన బైకు విన్యాసాలు చూస్తే విద్యార్థులు సైతం ఆందోళన చెందే విధంగా ఉందని, అలాంటి ఆకతాయిలను ఇప్పటికైనా పోలీసులు అవగాహన కల్పించి, బైక్ రేసింగ్ చేసే వారికి హితవు పలకాలని పలువురు గ్రామస్తులు విద్యార్థులు అంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు వీరిపై చర్యలు చేపట్టాలని వారు సూచిస్తున్నారు.

### మంచినీటి ట్యాంకులకు...
# లిక్విడ్ క్లోరేషన్ యంత్రాలు

**గోపాలపురం మార్చి 24 సూర్య న్యూస్:** గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులకు లిక్విడ్ క్లోరినేషన్ యంత్రాలను, ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయితీ గ్రామ కార్యదర్శి వి అనురాధ సోమవారం పాత్రికేయులకు తెలిపారు. గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకులకు లిక్విడ్ క్లోరినేషన్ యంత్రాలను అమర్చిన (ఏర్పాటుచేసిన) రక్షిత మంచినీటి సరఫరా అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గోపాలపురంలో ఉన్న ఐదు మంచినీటి సరఫరా ట్యాంకులకు ఒక్కొక్క ట్యాంకు 32000 ఖరీదైన యంత్రాలను మొత్తం 1,60,000తో ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### పొగాకు బోర్డులో 2024 -25 ఏడాదికి సంబంధించి
# పొగాకు కొనుగోళ్ళను ప్రారంభించారు

**గోపాలపురం మార్చి 24 సూర్యన్యూస్:** రాజమహేంద్రవరం రీజినల్ మేనేజర్ జి ఎల్ కె ప్రసాద్, ఆక్షన్ సూపరింటెండెంట్ అమూల్ డి.శామ్ ఆధ్వర్యంలో కొనుగోళ్లు ప్రారంభించారు. రైతులు హై గ్రేడ్ 27 బేళ్లు తీసుకురాగా కిలో ప్రారంభ ధర 290 చొప్పున కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈడి విశ్వ శ్రీ మాట్లాడుతూ ఇతర దేశాలలో ఏర్పడిన కొరతను బట్టి అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఏర్పడుతుందని అన్నారు. ఏర్పడిన కొరతను బట్టి నాణ్యమైన పొగాకు అత్యధిక లభిస్తుందని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారా ఆమె తెలిపారు. టుబాకో బోర్డు అధికారులు మాట్లాడుతూ గోపాలపురం పొగాకు బోర్డు పరిధిలో 2247 మంది రైతులు ఉన్నట్లు తెలిపారు. 2746 రిజిస్ట్రేషన్ బేరన్ లు ఉన్నట్లు తెలిపారు. 4, 806.94 హెక్టార్ల విస్తరణ పంట సాగు చేసేందుకు బోర్డు అనుమతి ఇవ్వగా రైతులు 5197.33 హెక్టర్లు పంట సాగు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది కి 11.33 విలియం కేజీల పొగాకు ఉత్పత్తి కొనేందుకు అనుమతి లభించింది మిలియన్ కేజీల ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేశామన్నారు.





### కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారిని
## సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మార్చి 24 సూర్యన్యూస్ :** కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారి జి.రాముడు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. కోడుమూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 11వ తేదీన హాస్టల్ లో ఉంటున్న పదవ తరగతి విద్యార్థి మహేష్ 7వ తరగతి విద్యార్థి పి. రాజు, 8వ తరగతి విద్యార్థి జె.ఇసాక్ లపై భౌతికంగా దాడికి పాల్పడినట్లు 24 వ తేదీన వాట్సప్ లో వీడియో వైరల్ అయింది. ఈ ఘటన 11 వ తేదీ జరిగినప్పటికీ పై అధికారుల దృష్టికి తీసుకురాకపోవడంతో పాటు వసతి గృహ నిర్వహణ లో సరైన పర్యవేక్షణ చేయకుండా విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించిన కారణంగా వసతి గృహ సంక్షేమ అధికారి జి.రాముడు ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు.

# వాడపల్లి వెంకన్న భక్తుల ఇబ్బందులపై ప్రత్యేక చర్యలు

**ఆలయ పరిసరాలను పరిశీలించిన అధికారులు..డిప్యూటీ కమిషనర్ చక్రధర్, ఎస్సై రాము, తహసిల్దార్ రాజేశ్వరరావు**

**ఆత్రేయపురం మార్చి 24 సూర్య న్యూస్ :** వాడపల్లికి వచ్చే భక్తులకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడానికి సోమవారం అధికారులు ఆలయ పరిసరాల్లో పర్యవేక్షించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఏడు ప్రదక్షిణాలు చేసే వారికి, స్వామివారి దర్శనం చేసుకునే వారికి కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ ఇబ్బందులను నియంత్రించేందుకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు, మండల తహసిల్దార్ రాజేశ్వరరావు, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము, ఆలయ సిబ్బందితో కలిసి స్వామివారి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం కొరకు మాడ వీదులు పార్కింగ్ పరిసరాలు పరిశీలించారు. వచ్చే వేసవికాలం, విద్యార్థుల సెలవులు దృష్టిలో ఉంచుకుని, రావణ శనివారాల్లో మరింత భక్తులు పెరిగే అవకాశం ఉందని, ఆలయం చుట్టూ ఉన్న షాపులు, ఆలయ పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు పలు సూచనలు చేశారు. ఎవరైనా భక్తులకు ఆటంకం కలిగించే విధంగా పార్కింగ్ పరిసరాల్లో, అలాగే ఎక్కడపడితే అక్కడ వ్యాపారం నిర్వహించిన అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ సిబ్బంది భక్తుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే వచ్చి నెల జరగబోయే పవిత్ర ఉత్సవాలకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టమన్నారు.








### భౌతికకాయం కు పూలమాల వేసిన...
# వాల్మీకి సంఘం అధ్యక్షులు

**నివాళులర్పించి సంతాపం తెలిపిన బండి**

**రాయదుర్గం మార్చి 24 సూర్య న్యూస్** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మృతుడు ప్రధానోపాధ్యాయులు మురహార (62) భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. సోమవారం రాయదుర్గం పట్టణం సెయింట్ పాల్స్ పాఠశాల ఏరియాకు చెందిన ఉపాధ్యాయుడు గుమ్మగట్ట మండలం గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఆకస్మిక మరణం చెందారు. ఆయన మరణించిన సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి మృతుడు స్వగృహం కు చేరుకొని నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. స్నేహశీలి, మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి, ఎలాంటి గర్వం లేని విద్యావేత్త ఉపాధ్యాయుడి అకాల మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు సిద్ధలింగప్ప, పైతోట ముత్తప్ప, లాలప్ప, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్, గొల్ల గోపాల్, గాజుల భీమరాజులు తదితరులు ఉన్నారు.



# ప్రపంచశాంతికి ప్రతీక ఇఫ్తార్

**ఆత్రేయపురం మార్చి 24 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా ప్రపంచ శాంతి కొరకు నిరసిస్తున్న ఇఫ్తార్ విందును స్థానిక అనూస్ హోంలో రావులపాలెం ఆర్కే హోటల్స్ సౌజన్యంతో ర్యాలి పరిసర గ్రామ ముస్లిం సోదరులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ వలియా బిలాల్ మస్జిద్ గౌరవ అధ్యక్షులు మహమూద్ షరీఫ్, జమాత్ ఏ ఇస్లామి హింద్ సెక్రటరీ సమీర్,గౌస్, బాబ్జి, ఆదాము, తాసు ఇస్మాయిల్, మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.





## స్మశాన వాటికలో బోరుకు మోటారు ట్యాంకు ఏర్పాటుచేసిన సర్పంచ్ అరుణ దేవి

**ఆలూరు మార్చి 24 సూర్య న్యూస్ :** పట్టణంలో వీరశైవ లింగాయతి స్మశానవాటికలో అంతిమ యాత్రలకు చిన్నకర్మ చేయడనికి వచ్చినవారికి, పితృదేవతలత పూజించే అక్కడికి వచ్చి పూజ కార్యక్రమాలు నిర్వహించే వారికి, మరియు గంగి పూజకు వచ్చినవారికి అక్కడ నీటి సమస్య ఉందని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్, ఆలూరు పట్టణం సర్పంచ్ ఎన్. అరుణాదేవి అక్కడ భోరుబావి నిర్మించి మోటర్ ఎర్పాటుచేసి అలానే ట్యాంక్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. లింగాయతులు సర్పంచ్ అరుణాదేవి, బెంగళూరు కిషోర్ ను అభినందించారు.

### పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేసిన
# జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్

**జిల్లా చివరి మండలం గా ఉన్నా కూడా ప్రశాంతంగా జరుగుతున్న పది పరీక్షలు అని హర్షం వ్యక్తం చేసిన డీఈవో**

**హొళగుంద మార్చి 24 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతం పాఠశాల ఏ మరియు బి సెంటర్లు అలాగే కేజీబీవీ పాఠశాల స్థానిక జూనియర్ కళాశాలలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాలుగు సెంటర్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా చివరి మండలంగా ఉన్నా కూడా హొలగుంద నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతుండటం హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న గణితశాస్త్రం పేపరును రెగ్యులర్ గా ఏ సెంటర్ నందు 161 విద్యార్థులకు గాను,157 మంది విద్యార్థులు, ప్రైవేటుగా 46 మందీ విధ్యార్థులకు 42 మంచి విద్యార్థులు హాజరయ్యారని, బి సెంటర్ నందు రెగ్యులర్గా 160 మంది విద్యార్థులకు 158 మంది విద్యార్థులు, ప్రైవేట్ గా 54 మంది విద్యార్థులకు గాను 48 మంది విద్యార్థులు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు రెగ్యులర్గా 130 మంది విద్యార్థులకు గాను 129 మంది, ప్రైవేటుగా 48 మంది విద్యార్థులకు గాను 44 మంది, కెజిబీవి పాఠశాలలో 99 మంది విద్యార్థులకు 97 మంది, ప్రైవేటుగా 19 మంది విద్యార్థులకు గాను 15 మంది విద్యార్థులు హాజరయ్యారని పాఠశాల పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు. మొత్తం మీద 10వ తరగతి పరీక్షలను విద్యార్థులు ప్రశాంత వాతావరణం మధ్య పరీక్షలు రాసినట్లు డీఈవో శామ్యూల్ పాల్ తెలిపారు. అలాగే స్థానికంగా ఉన్న ఎస్సీ హాస్టల్ను పునరుద్ధరించి హాస్టల్లో తిరిగి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని స్థానికులు తెలపగా, దానిపై సమగ్ర విచారణ చేసి తమకు తెలిపితే పునరుద్ధరించేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులను నేలపై రాశారన్న వార్తలపై స్పందిస్తూ 10వ తరగతి పరీక్షలు ఎక్కువమంది విద్యార్థులు రాయటం వల్ల విద్యార్థులకు బల్లలను అమర్చ లేకపోయారని, అయితే బల్లలు పాత సామానుల వారికి అమ్మారన్న దానిపై కూడా పరీక్షల అనంతరం విచారణ చేపడతామని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఎంఈఓ 1,2 జగన్నాథం, సత్యనారాయణల పనితీరు కూడా ఎంతో చక్కగా ఉందని అభినందించారు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి బయటకు వచ్చిన డీఈఓ శామ్యూల్ పాల్ ను స్థానిక నాయకులు డిఎస్ భాష, దుర్గాప్రసాద్,చలపతి, విజయ్ కుమార్, కన్నారావు, ఉషోదయ రూరల్ డెవలప్మెంట్ సంస్థ నిర్వాహకుడు సిహెచ్ నాగరాజు, తదితరులు ఆయన్ను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి చీఫ్ లు, డివోలు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### 30న ముక్కంటి ఆలయంలో
# పంచాంగ శ్రవణం

**శ్రీకాళహస్తి మార్చి 24సూర్య న్యూస్ :** ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 30వ తేదీ ఆదివారం శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పంచాంగ శ్రవణంతో పాటు కవి సమ్మేళనం నిర్వహిస్తామని... భక్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలని బాపిరెడ్డి కోరారు.

### 650-2 సర్వేనెంబరులో అవినీతి అక్రమాలపై కదిలిన
# బాదిత నూతన ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు

**సీపీఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వందలాదిగా ర్యాలీ**

**ధర్మవరం మార్చి 21 సూర్య న్యూస్** పట్టణంలో పేదలకు ఇచ్చే పట్టాల పంపిణీలో ఎక్కడచూసిన అవినీతి అక్రమాలే కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్నాయి అని తెలిపారు. పేదలకు అందాల్సిన పట్టాలన్నీ కొందరికే పరిమితం కావడంతో బాధితులంతా ప్రజాసంఘాలను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా 650-2 సర్వేనెంబర్ లో అర్హులకు పట్టాలు దక్కక పోవడంతో ,బాధితులంతా ఏకమై సిపిఐ వాటి అనుబంధ శాఖ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ, నిరసన చేపట్టారు. ఈ నిరసన గాంధీ నగర్ నుంచి ప్రారంభమై ఎన్టీఆర్, కళాజ్యోతి, కాలేజ్ సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, సిరికల్చర్ కార్యాలయం మీదుగా 650-2 సర్వేనెంబర్ స్థలాల వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ ర్యాలీకి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింక చలపతి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూ నాయకులు ఎర్రంశెట్టి రమణ ఆధ్వర్యంలో ఈ ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా మధ్యాహ్నం 1 గంట సమయం వరకు వేలాది మందితో ఈ నిరసన జరిగింది. ఎక్కడైతే అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయో ఆ ప్రాంతానికి ర్యాలీగా వెళ్లడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ నటరాజ్ అక్కడికి చేరుకొని, ఆందోళన కారులకు నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నిగ్గు తేల్చడమే కాకుండా అసలైన ప్లంబర్స్ కు న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుంచి కదిలేది లేదని సిపిఐ తోపాటు బాధితులు భీష్మించారు. దీంతో స్పందించిన తాసిల్దార్ 650-2 సర్వేనెంబర్ ఒకటో నెంబర్ లో 2024 ఫిబ్రవరి నెలలో పట్టాలు ఇచ్చారన్నారు. అయితే ఇందులో ఈ పట్టాలన్నీ అక్రమంగా తీసుకున్నవే అని ప్రాథమికంగా తేల్చామన్నారు. రెవెన్యూ, నిబంధనల ప్రకారం నడుచుకోకపోవడమే కాకుండా ఒకటి, రెండు కుటుంబం సభ్యులకే పట్టాలన్ని చేసుకున్నారని మా విచారణలో తేలింది అని వారు స్పష్టం చేయడం జరిగింది. పట్టణ పరిధిలో ఒక సెంటు మాత్రమే ఇవ్వాలని నిబంధన ఉందని, వాటిని కూడా తుంగలో తొక్కి ఎవరికి అనుగుణంగా వారు ఒకటిన్నర నుంచి మూడు సెంట్లు వరకు ఒక పట్టా పొందారు అని తెలిపారు. ఖాళీ స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకోవడం కూడా చట్ట విరుద్ధమని తాసిల్దార్ తేల్చేశారు. ఇందులో 76 మందికి పట్టాలు ఇవ్వగా 15 శాతము మంది ఇందులో అర్హులుగా ఉన్నారని, మిగిలిన వారందరూ అనఅర్హులే అన్నారు. వీటిపై నివేదిక తయారుచేసి కలెక్టర్ కు నివేదిస్తామన్నారు. ఈ నివేదిక రాగానే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందులో ఎటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు తమ నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు రమణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,సకల రాజా, చెన్నంపల్లి శ్రీనివాసులు, హరి, శ్రీధర్, నాగేంద్ర, ప్లంబర్స్ అసోసియేషన్ నాయకులు గోవిందరాజులు, అన్నం లక్ష్మీనారాయణ, తాజ్, ఆంజనేయులు, మహిళా సమాఖ్య నాయకురాలు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.





### స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్న

# శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్

**2వ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 24 సూర్య న్యూస్:** స్థానిక 2వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సోమవారం సాయంత్రం పర్యటించారు. స్థానిక ప్రజలను



సమస్యలు అడిగి తెలుసుకోగా ప్రధానంగా వారు రామాలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీలో పేరుకుపోతున్న చెత్తచెదారం గురించి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రామాలయం ఎదురుగా ఉన్న డ్రైనేజీకి మూడు వైపుల నుంచి మురగునీటితో పాటు చెత్తాచెదారం రావడంతో నిత్యం అది అక్కడే పేరుకుపోవడంతో ఒక్కోసారి రోడ్లపైకి మురుగునీరు ప్రవహించి దుర్గం వేస్తోందని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించి నగర పాలక సంస్థ ఎంహెచ్‌ఓ, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను పిలిచి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మురుగు నీరు ప్రవహించే పల్లం వైపునకు చెత్తాచెదారం వెళ్లకుండా ఒక గ్రిల్స్ అడ్డుగా పెట్టి నిత్యం ఆ చెత్తను తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అక్కడకు వచ్చిన మహిళలు విన్నవించిన ఇళ్లు, తదితర సమస్యలపై ఆయన స్పందించి త్వరలోనే అర్హులందరికీ ప్రభుత్వ ఇళ్లు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, స్థానిక టీడీపీ నాయకులు సలాది ఆనంద్, దొంగ నాగమణి, ఆడారి లక్ష్మీనారాయణ, ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

### రేపు ముక్కంటి హుండీ

# ఆదాయం లెక్కింపు

**శ్రీకాళహస్తి మార్చి 24 సూర్య న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 7గంటల నుంచి నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన హుండీలతో పరివార దేవతల వద్ద ఉన్న హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆలయ ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

# 6న సీతారాముల కల్యాణం

**శ్రీకాళహస్తి మార్చి 24సూర్య న్యూస్ :**

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణం నెహ్రూవీధిలో వెలసిన శ్రీపట్టాభిరామస్వామి ఆలయంలో వచ్చే నెల 6వ తేదీ ఆదివారం ఉదయం 11గంటలకు శ్రీరామనవమి పురస్కరించుకుని సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముక్కంటి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను...

# నాణ్యతగా పరిష్కరించాలి

**అకాల వర్షాలు తో నష్టపోయిన పంటల అంచనా నివేదికలు త్వరితగతిన తయారు చేయాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం మార్చి 24 సూర్య న్యూస్:** : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆర్జీలను స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్,రామ్మోహన్ డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 419 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే శనివారం సాయంత్రం ఉమ్మడి అనంతపురం జిల్లా నందు అకాల వర్షాలు వడగళ్ల వానతో జిల్లాలో అనేక చోట్ల ఉద్యానవన పంటలు నష్టం వాటిల్లిందని ముఖ్యంగా చేతికొచ్చిన అరటి పంటను రైతులు కోల్పోవడం జరిగిందని ఈ విషయమై జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని, ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రివర్యులు అకాల వర్షాల వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతుల్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నదాతలు ఎవరు ఆందోళన చెందొద్దని రైతులకు భరోసా కల్పించడం జరిగిందని అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఉద్యానవన, వ్యవసాయ, సిరికల్చర్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అవసరమున్నచోట్ల సచివాలయ సిబ్బందిని, వీఆర్వోలను, అగ్రికల్చర్ అసిస్టెంట్లను తదితర సిబ్బందిని ఈ పనులకు ఉపయోగించుకోవాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని వారికి అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారిలో భరోసా కల్పించాలని అన్నారు. ఈకేవై సీ ప్రక్రియ లో బొమ్మన హల్లు, తాడిపత్రి,అనంతపురం, వజ్ర కరూర్, కనేకల్లు, రాయదుర్గం, బెలుగుప్ప వెనుకబడి ఉన్నాయని ఈ మండలాల వారు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్‌ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం :డా.అమర్నాథ్ రెడ్డి**

**రుద్రవరం మార్చి 24 సూర్య న్యూస్ :** క్షయ వ్యాధి నిర్మూలించేందుకు అందరూ కంకణం కట్టుకోవాలని వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు . సోమవారంప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండలం లోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య సిబ్బంది క్షయవాది దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం లోని వైద్య సిబ్బంది,ఎఎన్ఎమ్ ,ఆశా కార్యకర్తల చేత ప్రతిజ్ఞలు చేయించారు. ఈ సందర్భంగా విద్యాధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ క్షయ అనేది ఊపిరితిత్తులకు సంబంధించినది అయిన చర్మం నుండి మెదడు వరకు శరీరంలోని ఏ భాగాలకైనా వచ్చే అవకాశం ఉంటుందన్నారు దీర్ఘకాలిక రోగాలలో క్షయ వ్యాధి ప్రధానమైనది అన్నారు. మైకో బ్యాక్టీరియా ట్యూబర్ కిలోసిస్ అనే సూక్ష్మ క్రిమి వల్ల ఈ వ్యాధి వస్తుందని



అన్నారు. ఒక వ్యక్తి శరీరంలోకి బ్యాక్టీరియా ప్రవేశించిన తర్వాత రక్తం ఆక్సిజన్ అధికంగా ఉన్న శరీర ప్రాంతాలలో కేంద్రీకృతమై క్రమంగా వ్యాధి పెరుగుతుంది అన్నారు. జ్వరం, దగ్గు దగ్గినప్పుడు రక్తం రావడం చాతిలో నొప్పి అనుకోకుండా బరువు తగ్గడం జరుగుతుందని అన్నారు. అలసట చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం కూడా క్షయ వ్యాధికి కారణాలు అని అన్నారు. శరీరంలో వ్యాధి నిరోధకతను బట్టి యాంటీ బయాటిక్స్ మందులను సూచించడం జరుగుతుందని అన్నారు. వ్యాధిని బట్టి రోగి మందులను తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది,ఎఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు క్షయ వ్యాధి గురించి అవగాహన ర్యాలీలను చేపట్టారు.

### పలు కుటుంబాలను పరామర్శించిన ఆ నియోజకవర్గం

# ఎమ్మెల్యే బత్తుల బలరాం

**తూర్పుగోదావరి /సీతానగరం మార్చి 24సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కూనవరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన రాజానగరం నియోజకవర్గం






శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ బిసి నాయకులు దండు బోయిన కృష్ణ అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబసభ్యులతో మాట్లాడి మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000/-ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చిక్కాల విష్ణుమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామ ర్శించారు. అలాగే దూలం వెంకట్ లక్ష్మి ఇటీవల స్వర్గస్తులైన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలగే ఆర్ ఎం పీ డాక్టర్ మనవరాలు ఇటీవల స్వర్గస్తులైన కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే చలమసెట్టి బూరిబాబు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.అలగే అమజాల పద్మావతి ఇటీవల స్వర్గస్తులైన వారి కుటుంబసభ్యులను పరామర్శించి అలాగే పెద్దేపు రత్నం అనారోగ్యంతో బాదపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి మనోధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను...

# అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 24 సూర్య న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును





అందజేసిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి రాజానగరం మండలం కొండగుంటూరు పాకలు గ్రామానికి చెందిన ముచ్చకర్ల రమణమ్మ కి రూ.30,872/- కొండగుంటూరు పాకలు గ్రామానికి చెందిన ఇజ్జద రామలక్ష్మి కి రూ.57,037/- సంపతనగరం గ్రామానికి చెందిన కుపరాటి నాగ సత్యవాణి కి రూ.80,616/-పుణ్యక్షేత్రం గ్రామానికి చెందిన చేట్ల భానుమతి కి రూ.37,142/- శ్రీకృష్ణపట్నం గ్రామానికి చెందిన బత్తిన చిన తాతారావు కి రూ.1,73,842/- శ్రీరామపురం గ్రామానికి చెందిన చప్పిడి దుర్గా వరలక్ష్మి కి రూ.45,300/-వెలుగుబంధ గ్రామానికి చెందిన వాకచర్ల హైమావతి కి రూ.1,62,000/-వెలుగుబంధ గ్రామానికి చెందిన ప్రగడ కృష్ణ కి రూ.70,300/-వెలుగుబంధ గ్రామానికి చెందిన బొమ్మిల దుర్గారావు కి రూ.27,515/-వెలుగుబంధ గ్రామానికి చెందిన మరుకుర్తి విష్ణు కి రూ.66,519/- నరేంద్రపురం గ్రామానికి చెందిన ఎలుబండి శ్రీను కి రూ.5,00,937/- కలవచర్ల గ్రామానికి చెందిన నారిపిరెడ్డి వీరన్న కి రూ.30,000/-సీతారామపురం,కలవచర్ల గ్రామానికి చెందిన నూనె పెద్ద అబ్బులు కి రూ.71,377/-ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

### సంక్షేమం,అభివృద్దే....

# కుటమి ప్రభుత్వం లక్ష్యం

**- టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**

**ఆలూరు (రూరల్) మార్చి 24 సూర్య న్యూస్:** సంక్షేమానికి కూటమి పెద్దపీట వేస్తుందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రసాద్ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి లు



అన్నారు. సోమవారం స్థానిక జనసేన మీడియా కోఆర్డినేటర్ స్వగృహంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను విడతల వారీగా అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ప్రతిపక్ష హెూదా కూడా సాధించలేని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రజల పక్షాన మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ప్రజల సమస్యలు అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి కృషి చేయాల్సిన వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకపోవడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు వచ్చే విద్యా సంవత్సరానికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఎస్సీ వర్గీకరణ కు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో డిఎస్సీకి కూడా మార్గం సుగుమనం అయిందన్నారు.. త్వరలోనే మంత్రి నార లోకేష్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయబోతునారన్నారు. మీడియాలో పబ్లిసిటీ కోసం వైసిపి ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు మేలు చేస్తుంది ఎవరో గమనిస్తునారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే విజన్ గా పెట్టుకున్నది మా కూటమి ప్రభుత్వమని, అందుకోసం పని చేస్తుందన్నారు.ఈ సమావేశం లో బి ఎస్ ఎన్ ఎల్ జిల్లా అడ్వైసర్ కమిటీ సభ్యులు జీవన్ కుమార్, టీడిపి నాయకులు కృష్ణ యాదవ్,కటారు కొండ సీ నప్ప ,గోవింద్, వెంకటరామప్ప చౌదరి,జనసేన నాయకులు అరవింద్, ఛత్రపతి పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాల మేరకు

# విస్తృతంగా కార్డెన్ /సెర్చ్ తనిఖీలు

**లైసెన్సు లేని వాహనాలు సీజ్..**

**పుట్టపర్తి క్రైమ్ మార్చి 24 సూర్య న్యూస్:** : ఈరోజు పుట్టపర్తి, ధర్మవరం సబ్ డివిజన్లలో డి.ఎస్.పి లు విజయ్ కుమార్, హేమంత్ కుమార్ పర్యవేక్షణలో , పుట్టపర్తి రూరల్




కర్ణాటక నాగేపల్లి , ధర్మవరం రూరల్ పరిధి లోని బృందావన కాలనీ ,సికేపల్లి పరిధిలోని కుంటిమద్ది గ్రామం లో సీఐ లు, ప్రభాకర్, సురేష్, శ్రీధర్ ,ఎస్సై లు , లింగన్న, కృష్ణమూర్తి ,సత్యనారాయణ, స్పెషల్ పార్టీ పోలీసులు , సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహిం చారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు ఇళ్లను రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమం మదం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు. కర్ణాటక నాగేపల్లి గ్రామంలో లైసెన్సు లేని 5, ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం అనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని సి ఐ సూచించారు.

### ఆదికవి నన్నయ యూనివర్సిటీ...

# పరీక్ష కేంద్రాల్లో వీసీ ఆకస్మిక తనిఖీలు

**తూర్పుగోదావరి/ రాజానగరం మార్చి 24 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో సోమవారం నుండి డిగ్రీ, బీఈడీ, లా పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ రాజమహేంద్రవరంలోని పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రాజ మహేంద్రవరంలోని ఏ.కె.సి. డిగ్రీ కాలేజ్, ఆదిత్య డిగ్రీ కాలేజ్, రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజ్ లోని పరీక్ష కేంద్రాలను వీసీ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో నియమ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించామని, కళాశాలల యాజమాన్యాలు ఆ దిశగా దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల్లలో డిగ్రీ 4,6 సెమిస్టర్స్



పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం అయ్యాయని అన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 109 కేంద్రాల్లో సుమారు 22 వేల మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తారన్నారు. అలాగే బీఈడీ బీపీఈడీ డీపీఈడీ 1 సెమిస్టర్ పరీక్షల నిమిత్తం 20 కేంద్రాల్లో రెండు వేల ఐదు వందల మంది, లా 8,10 సెమిస్టర్ పరీక్షలకు 3 కేంద్రాల్లో ఐదు వందల మంది పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లను కళాశాలల నిర్వాహకులు పర్యవేక్షించాలని తెలియజేశారు. వేసవి కాలంలో విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, కరెంట్ సమస్యలు లేకుండా, శుభ్రమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో నియమ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహించాలని, ఏదైనా సమస్య తలెత్తితే సంబంధిత పరీక్షా కేంద్రం పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అందరూ అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పని చేయాలన్నారు.